# మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com epaper.manananationalistvoice.com

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 97 | 03 మంగళవారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.


# పశ్చిమాసియా ఘటనలతో ఉద్రిక్తత

## అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడికి మోడీ ఫోన్

**న్యూఢిల్లీ,మార్చి2 నేషనలిస్ట్ వాయిస్**




ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ సైనిక చర్య, ఇందుకు ప్రతిగా ఇరాన్ జరుపుతున్న దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణలు, డ్రోన్ దాడులపై విరుచుకు పడుతుండటం పరిస్థితిని మరింత తీవ్రం చేస్తోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సౌద్, బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారంనాడు ఫోను చేశారు. ఇరువురు నేతలతో సంభాషణల్లో సౌదీ అరేబియా, బహ్రెయిన్‌పై ఇరాన్ జరుపుతున్న దాడులను మోదీ ఖండించారు. రెండు దేశాల్లోని భారతీయుల భద్రతపై ఆరా తీశారు. కాగా, దీనికి ముందు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో మోదీ ఫోనులో మాట్లాడారు. ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేశారు. పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఘర్షణలను సాధ్యమైనంత త్వరగా ముగించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించారు. ఆదివారం రాత్రి భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీకి కూడా మోదీ అధ్యక్షత వహించారు. పశ్చిమాసియాలో ఘర్షణల వల్ల తలెత్తిన పరిణామాల, ఆయా దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయుల భద్రతపై సమావేశంలో చర్చించారు. సంభాషణకు సంబంధించి ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా కీలక విషయాలను పంచుకున్నారు. యూఏఈ అధ్యక్షుడిని తన 'సోదరుడు' అని సంబోధిస్తూ, అక్కడ జరిగిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

## ఆకాశంలో కనిపించనున్న బ్లడ్‌మూన్

**హైదరాబాద్,మార్చి2 నేషనలిస్ట్ వాయిస్**



మంగళవారం రాత్రి ఆకాశంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం కానుంది. సంపూర్ణ చంద్ర గ్రహణంతో ఈ అవకాశం దక్కనుంది. ప్రపంచవ్యాప్తంగా 'బ్లడ్ మూన్' కనువిందు చేయనుంది. మంగలశారం మధ్యాహ్నం 3.20 గంటల ప్రాంతంలో బ్లడ్‌మూన్ దశ ప్రారంభం కానుంది. అయితే, దీని ప్రభావం మాత్రం 4.34 గంటల నుంచి మొదలవ్వనుంది. ఇండియాలోని చాలా రాష్ట్రాల్లో బ్లడ్‌మూన్‌ను చూడాలంటే సూర్యాస్తమయం వరకు వేచి చూడాల్సిందే. ఇక, తెలుగు రాష్ట్రాల్లో కూడా సాయంత్రం 6 గంటల తర్వాతే బ్లడ్‌మూన్ ఉంటుంది. గ్రహణం ముగిసే చివరి ఘట్టాన్ని వీక్షించే అవకాశం కూడా తెలుగు రాష్ట్రాలకు ఉండనుంది. భూమి నీడ చంద్రునిపై పూర్తిగా పడినప్పుడు సంపూర్ణ చందగ్రహణం ఏర్పడుతుంది. భూ వాతావరణం సూర్యకాంతిని వక్రీకరించి, కేవలం ఎరుపు రంగు కిరణాలను మాత్రమే చంద్రునిపైకి ప్రసరింపజేస్తుంది. దీని వల్ల చంద్రుడు ఎరుపు రంగులో మెరుస్తూ కనిపిస్తాడు. చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తాడు కాబట్టి.. దాన్ని 'బ్లడ్‌మూన్' అని పిలుస్తారు. చంద్రునిపై భూమి నీడ దాదాపు ఒక గంట రెండు నిమిషాల పాటు పడనుంది. అయితే, ఇండియాలోని ప్రజలు బ్లడ్‌మూన్‌ను కొంత సమయం పాటు మాత్రమే చూసే అవకాశం ఉంటుంది.

# యుద్ధంతో బంగారం ధరల షాక్

## ఏకండా తొమ్మదిన్నర వేలు పెరుగుదల

**న్యూఢిల్లీ,మార్చి2 నేషనలిస్ట్ వాయిస్**

బంగారం ధరలు కొనుగోలుదారులకు భారీ షాక్ ఇచ్చాయి. ఇరాన్ పై అమెరికా– ఇజ్రాయెల్ దాడుల అనంతరం అమాంతం వీటి రేట్లు పెరిగాయి. మధ్యప్రాచ్యంలో కొన సాగుతున్న సంఘర్షణలే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం. పెట్టుబడుల భద్రత కోసం పెట్టుబడి దారులు బంగారం, వెండి వంటి సురక్షిత ఆస్తులను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో మార్కెట్ అస్థిరంగా కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. గత వారం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు ఏకంగా 9,430 రూపాయల మేర ప్రియం కాగా, 22 క్యారెట్ల బంగారం ధరలో 8,550 రూపాయల పెరుగుదల నమోదైంది. వీటి రేట్లు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. వారం ముగిసేసరికి రికార్డు స్థాయికి చేరుకుంటాయనే అంచనాలు ఉన్నాయి. రూ. 1,75,000 నుండి 1,80,000 రూపాయల వరకు వెళ్లచ్చు. మల్టీ కమోడిటీ ఫ్యూచర్స్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 3.15 శాతం పెరిగింది. ప్రారంభ ట్రేడింగ్ లో రాకెట్ లా దూసుకెళ్లింది ఏకంగా 1,67,217 రూపాయలకు చేరింది. ఆ తర్వాత ఇది ఎక్కడా ఆగలేదు. 3.25 శాతానికి ఎగబాకింది. 1,68,000 వరకూ వెళ్లింది. ఈ మధ్యకాలంలో ఈ స్థాయిలో బంగారం రేట్లు పెరగడం ఇదే తొలిసారి. కిలో వెండి ధర కూడా ఒక్కసారిగా జంప్ అయింది. 2.92 శాతం మేర పెరుగుదల కనిపించింది ఇందులో. రూ. 2,90,900 నుండి రూ. 2,93,887 వరకు పెరిగింది. అంతర్జాతీయ కామిక్స్ మార్కెట్‌లో స్పాట్ బంగారం ధర ఔన్సుకు 5,350 డాలర్ల మార్కును అధిగమించింది.. 5,345.50 నుండి రెండు శాతం మేర పెరుగుదలతో 5,351.60 వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ధర కూడా ఔన్సుకు 0.81 నుండి 1.08 శాతం అంటే 94.30 డాలర్ల వరకు పుంజుకుంది. అంతర్జాతీయంగా వీటి రేట్లకు ఏ స్థాయిలో డిమాండ్ పెరిగిందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉన్నాం

- క్రీడాకారులకు ఆర్థిక సాయం,
- ఇతర ప్రోత్సాహకాల అందచేత

## ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వం అండ

## మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష

**హైదరాబాద్,మార్చి2 నేషనలిస్ట్ వాయిస్**



క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 2026-2027 బడ్జెట్ లో క్రీడాకారులకు ఆర్థిక సహాయం, ఇతర వసతులపై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ రాష్ట్ర ప్రభుత్వం నూతన క్రీడా పాలసీ తీసుకు వచ్చి క్రీడలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ఆటల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. అందులో భాగంగా క్రీడా శాఖకు 2026-2026 బ్జడెట్ లో అధిక నిధుల కేటాయింపుతో పాటు, క్రీడాకారులకు ఆర్థిక సహాయంపై అధికారులతో చర్చించారు. ఒలంపిక్, పారా ఒలంపిక్, అంతర్జాతీయ, జాతీయ ఆటల పోటీల్లో పతకాలు సాధిందించిన వారికి ఆర్థిక సహాయం అందించేలా బ్జడెట్ లో కేటాయింపులు ఉండేలా ప్రతిపాదనలు పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# బాన్సువాడ ఘటన దురదృష్టకరం



## హిందువులంతా ఐక్యంగా పోరాడాలి

## హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు

## ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు

## కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు

**కామారెడ్డి,మార్చి2 నేషనలిస్ట్ వాయిస్**

హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

## - తెలంగాణ వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**న్యూఢిల్లీ,మార్చి2 నేషనలిస్ట్ వాయిస్**

మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

## అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం

## రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం

## డిసిసి అధ్యక్షులు శిక్షణ శిబిరం ముగింపులో సిఎం రేవంత్



**వికారాబాద్,మార్చి2 నేషనలిస్ట్ వాయిస్**

:లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజా సమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు.

# ఇజ్రాయిల్ దాడుల్లో 555 మంది మృతి



# పేదింటి గృహ నిర్మానానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం మాజీ సర్పంచ్ డా. రాజునాయక్

**ఇబ్రహీంపట్నం, 02 మర్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన కొమ్ము ఈశ్వర్ (ఢిల్లీ) గృహ నిర్మాణ ఖర్చుల కోసం మాజీ సర్పంచ్ డా. రాజునాయక్ 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజలకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జెనిగే శ్రీశైలం, 5 వ వార్డు సభ్యులు యంజాల విజేత చంద్రకాంత్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఒంగూరి రాజు, బి ఆర్ ఎస్ సీనియర్ కార్యకర్తలు పంది నర్సింహా, కందికంటి రాందాస్, మూలి జంగయ్య, మూలి రాజు, పంది సురేష్, మూలి అనిల్, మూలి రాకేష్, కందుకూరి చింటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను జిల్లా ఉన్నతాధికారులు తనిఖీలు చేయాలి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలలను జిల్లా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలల్లో వైరల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు మరియు సంక్షేమ హాస్టళ్లను సంబంధిత శాఖాధికారులు తప్పనిసరిగా సందర్శించాలని సూచించారు. జిల్లా అధికారులు తమకు కేటాయించిన ప్రభుత్వ పాఠశాలలు, వెల్ఫేర్ హాస్టళ్లకు వెళ్లి విద్యార్థుల సమస్యలను తెలుసుకోవాలని, హాస్టళ్లలో ఉన్న వాతావరణాన్ని పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకోవడంతో పాటు, వారితో కలిసి మధ్యాహ్న భోజనం లేదా రాత్రి భోజనం చేయాలని సూచించారు.హాస్టళ్లలో పరిశుభ్రత, పారిశుధ్యం సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించాలని, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశుభ్రంగా, నాణ్యంగా ఉందో లేదో తనిఖీ చేయాలని ఆదేశించారు. భోజనం విద్యార్థులకు వడ్డించే ముందు సూపర్వైజర్ తప్పనిసరిగా రుచి చూసి నిర్ధారించాలనే నిబంధన అమలవుతోందో లేదో చూడాలని తెలిపారు.అధికారులు సందర్శనలో గుర్తించిన సమస్యలు, అవసరాలను ప్రభుత్వం అందించిన గూగుల్ ఫారమ్‌లో నమోదు చేసి వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్శన కార్యక్రమాన్ని ఈ నెల 5వ తేదీ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



# స్పెల్ బీ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల సత్తా

- విద్యార్థులను అభినందించిన చైర్మన్
- మాటేటి సంజీవ్ కుమార్ - ప్రిన్సిపల్ కృష్ణప్రియ

**సుల్తానాబాద్, మార్చి-02 నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రస్థాయి స్పెల్ బి పోటీల లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో మార్చిఒకటవ తేదీన నిజామాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పెల్‌బీ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను ప్రదర్శించారు.ఈ పోటీల్లో కేటగిరీ ఒకటి లో ఎం. సంచిత్, కేటగిరీ రెండు లో వి. తనీష్ రావు,ఎం.సాహితి పాల్గొన్నారు.మూడవ తరగతికి చెందిన ఎం. సంచిత్ రాష్ట్ర స్థాయి స్పెల్ బీ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుని ప్రథమ స్థానంలో నిలిచాడు.కేటగిరీ రెండు లో వి. తనీష్ రావు, ఎం. సాహితి "రైజింగ్ స్టార్" అవార్డులు దక్కించుకున్నారు.రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన సంచిత్‌కు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక లభించింది. వచ్చే ఆదివారం మార్చి ఎనిమిదిన హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని విజేతలను అభినందిస్తూ వారి పురోగతికి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..



# ఇప్పటిదాకా ఒక లెక్క..ఇకపై మరో లెక్క

ఇళ్ల నిర్మాణాలకు డబ్బులు అడగొద్దు...దరఖాస్తుదారులను ఇబ్బంది పెట్టొద్దు

బ్రోకర్లు, ఏజెన్సీల ద్వారా లంచాలు తీసుకుంటే ఇబ్బందులు తప్పవు

అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవు

తప్పు చేస్తే మిమ్ముల్ని భగవంతుడు కూడా కాపాడలేరు

మీరు నిజాయితీగా ఉంటే కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా

అవినీతికి అర్రులు చాచే వాళ్లకు ఇక్కడ తావు లేదు.... బదిలీపై వెళ్లొచ్చులి

మీపై రాజకీయ ఒత్తిళ్లు ఉండవు...బీజేపీ కార్పొరేటర్లు అవినీతికి చోటివ్వరులి

ఇతరులతో అంటకాగి తప్పు చేస్తే మీకే ముప్పు

కరీంనగర్ లో ఇంటి నిర్మాణానికి ఈజీగా పర్మిషన్లు వస్తాయనే నమ్మకం కలిగించండి

రాష్ట్రమంతా టౌన్ ప్లానింగ్ విభాగంలో మార్పులకు కరీంనగర్ స్ఫూర్తిగా నిలిచేలా పనిచేయండి

టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవిన్యూ శాఖలపై తక్షణమే కార్పొరేటర్లకు అవగాహన సదస్సు నిర్వహించండి

టౌన్ ప్లానింగ్ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ దిశా నిర్దేశం

కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లతో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష

కరీంనగర్ కు ఐకానిక్ గా నిలిచే ప్రాజెక్టులపై ప్రతిపాదనలు రూపొందించాలని సూచన

కరీంనగర్ కార్పొరేషన్ లో మార్పుకు శ్రీకారం చుట్టిన బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

"ఒక్క ఛాన్స్ ఇవ్వండి. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి. మార్పు చూపిస్తా. అవినీతికి తావు లేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేస్తా." మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఇదే ప్రధాన అస్త్రంగా చేసుకుంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన ప్రచారమిది. బండి సంజయ్ విజప్తికి సానుకూలంగా స్పందించిన కరీంనగర్ ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీజేపీకి అత్యధిక స్థానాలను అప్పగించి మేయర్ పీఠాన్ని కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ఇచ్చిన మాటకు కట్టుబడి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రక్షాళనకు నడుం బిగించారు. అందులో భాగంగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో కలిసి ఈరోజు ఉదయం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశమయ్యారు. టౌన్ ప్లానింగ్ విభాగం డీసీపీ, ఎసీపీలుసహా సిబ్బంది అంతా హాజరైన ఈ సమావేశంలో "ఇప్పటిదాకా ఒక లెక్క. ఇకపై మరో లెక్క. ఇళ్ల నిర్మాణాలకు అనుమతుల కోసం డబ్బులు అడగొద్దు...బాధితులను ఇబ్బంది పెట్టొద్దు. అవినీతికి తావు లేకుండా ఇంటి అనుమతుల కోసం వచ్చే ప్రజలకు సులువుగా అనుమతి ఇచ్చేలా చేయాల్సిందే. బ్రోకర్ల ద్వారా ఏజెన్సీలను పెట్టుకుని ప్రజలను వేధిస్తూ లంచాలు తీసుకుని అనుమతి ఇవ్వాలనుకుంటే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదు. అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే వెంటనే బదిలీపై వెళ్లవచ్చు. నిజాయితీగా రూల్స్ ప్రకారం పనిచేసే వాళ్లపై మా రాజకీయ ఒత్తిళ్లు ఉండవు. వాళ్లపై ఈగ కూడా వాలనివ్వను. కంటికి రెప్పలా కాపాడుకుంటా."అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఎమన్నారంటే.....మిమ్ముల్ని బెదిరించడానికో, భయపెట్టడానికో పిలవలేదు. పూర్తి పారదర్శకతతో పనిచేయాలి. మీరు నిజాయితీగా, నిబంధనల ప్రకారం పనిచేస్తూ ఇంటి పర్మిషన్ల కోసం మీ వద్దకు వచ్చే ప్రజలకు సులువుగా అనుమతి ఇచ్చే విషయంలో మీకు పూర్తిగా స్వేచ్ఛనిస్తున్నా. మీరు తప్పు చేస్తే భగవంతుడు కూడా మిమ్ముల్ని కాపాడలేరు. మీపై రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా పట్టించుకోవద్దు. మా బీజేపీ కార్పొరేటర్ల నుండి ఒత్తిళ్లు రాకుండా నేను చూసుకుంటా. మీరు మాత్రం నిజాయితీగా ఉంటూ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిందే. అట్లా చేస్తే మీపై ఈగను కూడా వాలనివ్వను. మిమ్ముల్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యతను పూర్తిగా నేనే తీసుకుంటా. రూల్స్ కు భిన్నంగా అధికార పార్టీతో అంటకాగుతూ అవినీతికి పాల్పడుతూ ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం నష్టపోయేది మీరే. ఇకపై మీ దగ్గరకు వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు. కసరుకోవద్దు. చిరునవ్వుతో పలకరించండి. వారికి నిబంధనలను వివరించి అందుకు అనుగుణంగా అనుమతి కోసం దరఖాస్తు చేసుకునేలా సహకరించండి. అనుమతి ఇవ్వండి. టౌన్ ప్లానింగ్ అంటేనే కరప్షన్ అనే భావన ప్రజల్లో పేరుకుపోయింది. ఇప్పటిదాకా ఒక లెక్క. ఇకపై మరో లెక్క. టౌన్ ప్లానింగ్ లో కరప్షన్ పై మీడియాలో వార్తలు వస్తే వెంటనే స్పందించాలి. తగిన చర్యలు తీసుకోవాలి. ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే సులువుగా అనుమతి ఇవ్వాలే తప్ప రూల్స్ పేరుతో రకరకాల కొర్రీలు పెట్టి ప్రజలను ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిప్పించుకోవచ్చు. బ్రోకర్లతో, ఏజెన్సీలతో పని లేకుండా వాళ్లకు పైసలిచ్చుకునే పని లేకుండా ఈజీగా ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలి. అందుకోసం మున్సిపల్ ఆఫీసుకు వచ్చే ప్రజల కోసం "హెల్ప్ డెస్క్" తరహా టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక పేరుతో డెస్క్ ను ఏర్పాటు చేయాలి. కరీంనగర్ మున్సిపల్ పాలక వర్గం మారింది. నెలరోజుల్లో కచ్చితంగా మార్పు కన్పించాలి. కొత్త పాలకవర్గం మార్క్ చూపాల్సిందే. కొంత మంది అధికారులు సొంతంగా బ్రోకర్లను, ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుని వాళ్ల ద్వారా పనులు చేయిస్తూ పైసలు దండుకుంటున్నారు. ఇకపై అట్లా ఉండటానికి వీల్లేదు. అవినీతితో సంపాదించిన పాపపు సొమ్ము ఎక్కువ కాలం ఉండదు. మీ కుటుంబానికి ఆ సొమ్ము మంచిది కూడా కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎవరైనా ఇంకా అవినీతిని కొనసాగిస్తామనుకుంటే మాత్రం కరీంనగర్ లో ఉండటానికి వీల్లేదు. బదిలీపై వెళ్లొచ్చు. వాళ్లకు నేను సహకరించి బదిలీ చేయిస్తా.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏ విభాగంలో ఏ అధికారి ఏ విధంగా పనిచేస్తున్నారు? అవినీతికి పాల్పడుతున్నారా? అధికార పార్టీతో అంటకాగుతున్నారా? అనే విషయాలన్నీ నాకు తెలుసు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న నాకు ప్రత్యేకంగా ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉంటుంది. మున్సిపల్ అధికారులపై నిఘా ఉంటుంది. మీరేం చేస్తున్నారో పక్కా సమాచారం వస్తుంది. గతంలో మీరు ఏం చేశారో నాకు అనవసరం. ఇకపై మాత్రం అవినీతికి దూరంగా ఉండాలి. పనుల కోసం వచ్చే సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా అనుమతి ఇవ్వాలి. సహకరించాలి.అనుమతి లేకుండా అనధికారికంగా ఇండ్లు, కమర్షియల్ భవనాలు నిర్మిస్తుంటే... ఆరంభంలోనే వాటిని ఆపాలి. నోటీసులివ్వాలి. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం ఎన్ని నిర్మాణాలు అక్రమంగా, అనధికారికంగా కొనసాగుతున్నాయో గుర్తించి వాటన్నింటినీ వారం రోజుల్లోపు నోటీసులివ్వండి. నోటీసులకు సమాధానం ఇవ్వకపోయినా, అక్రమ నిర్మాణాలను కొనసాగించినా కొరడా ఝుళిపించండి. డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సహాయం వాటిని కూల్చివేయండి. ప్రభుత్వ స్థలాలను పూర్తిగా కాపాడాలి.గతంలో కరీంనగర్ లో ఇంటి ముందు ఇసుక, కంకర కన్పిస్తే ఒకవైపు కార్పొరేటర్లు, ఇంకోవైపు టౌన్ ప్లానింగ్ అధికారులు వాలిపోయి బెదిరించి వసూళ్లు చేసే వాళ్లు. అలాంటి కార్పొరేటర్లను ప్రజలు తిరస్కరించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన వాళ్లలో 46 మంది కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లే ఉన్నారు. ముఖ్యంగా బీజేపీ కార్పొరేటర్లు అలాంటి వాటి జోలికి పోరు. ఇతర పార్టీల కార్పొరేటర్లు ఎవరైనా వాటికి అలవాటు పడితే రూల్స్ ప్రకారం వ్యవహరించండి. ఇకపై అలాంటి వాటికి తావు లేకుండా ఉండటం కోసం మూడు రోజుల్లోగా కార్పొరేటర్లు, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, శానిటేషన్ విభాగాల అధికారులతో "అవగాహన సదస్సు"ను ఏర్పాటు చేయండి.మళ్లీ చెబుతున్నా. మా నుండి మీపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు ఉండవు. స్వేచ్ఛగా పనిచేసుకోవచ్చు. నెలరోజుల్లో మున్సిపల్ ఆఫీసులో మార్పు రావాలి. కరీంనగర్ లో ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే చాలా సులువుగా అనుమతి వస్తుందనే నమ్మకం ప్రజలకు రావాలి. ఆచరణలో చూపాలి. కరీంనగర్ స్ఫూర్తితో రాష్ట్రమంతటా టౌన్ ప్లానింగ్ విభాగంలో మార్పులకు నాంది పలకాలి. ఆ విధంగా మీరు పనిచేసి చూపండి.కరీంనగర్ కు ఐకానిక్ గా ఉండే ప్రాజెక్టులు ఏమైనా ఉంటే చెప్పండి. వాటి అమలు కోసం, నిధుల కోసం నేను ప్రయత్నిస్తా. పెద్ద ఎత్తున సీఎస్సార్ ఫండ్స్ తీసుకొస్తా. అతి త్వరలోనే "అటల్ క్యాంటీన్" లను ఏర్పాటు చేసి ఆసుపత్రులు, మార్కెట్ కూడళ్లలో పేదలకు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని కడుపు నిండా పెట్టేలా చర్యలు తీసుకుంటా.





# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్

అభినందనలు తెలిపిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్, పలువురు ప్రముఖులు

**నేషనలిస్ట్ వాయిస్ ,ఇబ్రహీంపట్నం:**

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎలక్షన్లో బిజెపి పార్టీ తమ సత్త చాటు తుందని మాజీ భువనగిరి పార్ల మెంటు సభ్యులు, బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సోమ వారం డా. బూర నర్సయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా ఇబ్రహీం పట్నం నియోజ కవర్గంలోని బొంగులూరు వద్ద కళ్లెం జంగారెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు,ఎంపీలు, పలువురు ప్రము ఖులు ఆయనను కలిసి పుష్పగు చ్ఛాలు పూలమాలలు ప్రత్యేక బహుమ తులు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపార ు.ఈ సందర్భంగా డా. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.....తనపై ప్రేమ అభిమా నాలతో తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞ తాభివం దనాలు తెలియజేశారు. గడ్చిన రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని,ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని వచ్చే స్థానిక సంస్థలు మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో బిజెపి పార్టీ తెలంగాణలో మెజార్టీ స్థానాన్ని దక్కించుకొని కాషాయం జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని సత్యనారాయణ, ముత్యాల మహేందర్, ఆడెపు రాఘవేంద్ర స్వామి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, ఎన్నో యాదగిరి రెడ్డి, నరేందర్ గౌడ్ పలువురు బిజెపి జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకు ప్రోత్సాహం లేదు...!

- మోడీ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి ఏటా పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్..

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ ప్రభుత్వం లో క్రీడలకు ప్రోత్సాహం లేకుండా పోయిందని , మోడీ ప్రభుత్వం క్రీడాకారులను , క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం క్రీడా పోటీల్లో బాగా మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో సోమవారం మానకొండూర్ జడ్పి పాఠశాల లో క్రీడలను నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి క్రీడాకారులను గుర్రాల వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి తో కలిసి పోటీలను ప్రారంభించారు. వాలీ బాల్, కబడ్డీ, ఖో ఖో తో పాటుగా అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు.క్రీడల్లో ప్రతిభా పాటవాలను చూపించిన వారికి విద్యా రంగాల్లో రిజర్వేషన్ లభిస్తుందని పేర్కొన్నారు.క్రీడలతో దేహ దారుఢ్యం పెరిగుతుందని అన్నారు. పాఠశాల స్థాయి నుండే క్రీడల పై శ్రద్ధ చూపించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.క్రీడలను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశ స్థాయిలో ప్రతీ నియోజకవర్గ స్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు ఇటువంటి క్రీడలను నిర్వహించేందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లో ఎంపీ లు ముందుకు కొనసాగుతున్నారని, ఆ దిశలోనే స్థానిక ఎంపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారం తో ఈ క్రీడలను నిర్వహించినట్లు పేర్కొన్నారు.క్రీడాల నిర్వహణ పై జిల్లా సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ పర్యవేక్షణ చేశారు.ఇట్టి క్రీడలకు అంపైర్ లు గా సంపత్, అనిల్, శ్రీధర్, వెంకటేష్ అరవింద్ లువ్యవహారించారు.మానకొండూర్ అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, కేశవపట్నం అధ్యక్షులు ఎనుగుల అనిల్, తిమ్మాపూర్ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, గన్నేరువరం అధ్యక్షులు తిప్పర్తి నికేష్,జిల్లా నాయకులు భాషబోయిన ప్రదీప్, దూలం కిరణ్, బోనాల మోహన్, గడ్డం అరుణ్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, అశ్విన్, ఉషాకోయిల రమేష్, అరెల్లి శ్రీహరి,శీలం కుమార్ యాదవ్,వీరగోని రాజు, రేగూరి సుగుణాకర్, మాదాసు కుమార్, రాచమల్ల శ్రీనివాస్, సాయి లు కార్యక్రమంలో





పాల్గొన్నారు.

## ప్రతినెల చివరి వారంలో పౌర హక్కుల దినం నిర్వహించాలి!!

- మండల స్థాయి అధికారులతో అవగాహన కల్పించాలి!!.
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం!!.
- గంధం నాగరాజ్, మీసాల రామన్న!!.

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి జిల్లాలో 15 మండలాలలో ప్రతి నెల లాస్ట్ వారంలోని పౌర హక్కుల దినం నిర్వహించి, దళిత సంఘాలు ప్రజాసంఘాలకు ప్రతి మండలంలో సమాచారాన్ని ఇచ్చి అంటరానితనాన్ని రూపుమాపాలని, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్, గంధం నాగరాజ్, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు, మీసాల రామన్న మాదిగ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు లు ప్రత్యేక చొరవ తీసుకొని, వనపర్తి జిల్లాల్లో ఉన్న సిఐ లు వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట సిఐ. రాంబాబు, ఆత్మకూరు సీఐ శివ కుమార్, మండలలో స్థాయి ఎస్ఐలకు, ఎమ్మార్వోలకు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో దళిత సంఘాల, ప్రజాసంఘాల నాయకులు అందరితో కలిసి పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి, ప్రతి గ్రామంలో కుల నిర్మూలన, అంటరానితనం, దేవాలయ ప్రవేశం, కుల నిర్మూలన కోసం దళిత కులాలతో కలిసి సహపంక్తి భోజనం చేయాలని, వివిధ శాఖలో ఉన్న జిల్లా ఆఫీసర్ లందరూ పాల్గొనాలని, కలెక్టర్ కు వినతిపత్రంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు చిట్యాల కర్ణాకర్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మృతునికి శ్రద్ధాంజలి ఘటించిన శ్రీశైలం నిర్వాసితల కమిటీ సభ్యులు

- రాలిపోయిన మరో శ్రీశైలం నిర్వాసితుడు

- ఇంకెంత మంది చనిపోతే ప్రభుత్వం మేలుకుంటుంది

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల శ్రీశైల ముప్పు బాధ్యతలు 98 జీవో నిర్వాసితులు గుమ్మడం గ్రామానికి చెందిన కురుమయ్య చనిపోయాడన్న విషయం తెలుసుకొని వారి స్వగ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల ఉద్యమంలో క్రియాశీలంగా పనిచేసిన గుమ్మడం గ్రామానికి చెందిన కురుమయ్య (65) గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. నాలుగు దశాబ్దాలుగా నిర్వాసితుడిగా జీవిస్తూ, జీవో నెంబర్98 ప్రకారం ఉద్యోగం కోసం నిరంతరం పోరాడిన ఆయన మృతి నిర్వాసిత వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే శ్రీశైలం నిర్వాసితుల సంఘం సభ్యులు గుమ్మడం గ్రామానికి చేరుకుని మృతుని పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కురుమయ్య గ్రామంలో మంచి వ్యక్తిగా పేరు పొందినవారని, ఆయన మృతి గ్రామానికి తీరని లోటు అని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం కోసం అహర్నిశలు పోరాటం శ్రీశైలం ప్రాజెక్టు నీటిముంపుతో ఇల్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు జీవో98 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ కురుమయ్య దశాబ్దాలుగా ఉద్యమంలో ముందుండి నడిచారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 188 రోజులు నిరంతర రిలే నిరాహార దీక్షలు, రంగాపూర్ సమీపంలో జాతీయ రహదారి దిగ్బంధనం, రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, ఐఏఎస్ అధికారులను కలవడం వంటి అనేక ఉద్యమ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారుతన వయసు దాటిపోతుందన్న ఆవేదనతో పాటు, టీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల తనకు ఉద్యోగం రాకపోవచ్చున్న బెంగతో కురుమయ్య తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారని నిర్వాసితులు తెలిపారు. ఈ క్రమంలోనే గుండెపోటుతో ఆయన మృతిచెందడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని వారు ఆరోపించారు. ఇది సహజ మరణం కాదు ప్రభుత్వ హత్య కురుమయ్య మృతిని సాధారణ మరణంగా చూడలేమని, నిర్వాసితులపై కొనసాగుతున్న ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఉద్యమ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు తాలూకాల నుంచి పెద్ద సంఖ్యలో నిర్వాసితులు గుమ్మడం గ్రామానికి చేరుకుని కురుమయ్యకు ఘన నివాళులర్పించారు. శ్రీశైలం నిర్వాసిత కమిటీ సభ్యులు గోవిందు, శ్రీనివాసులు, సుధాకర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవో 98ను పూర్తిగా అమలు చేసి అర్హులైన నిర్వాసితులందరికీ తక్షణమే ఉద్యోగాలు కల్పించాలి. నిర్వాసితుల న్యాయపోరాటానికి నిర్వాసితులు అండగా నిలిచి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుంది. కురుమయ్య ఆశయం కొనసాగుతుంది. నిర్వాసితుల పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.





ఇది కేవలం శ్రద్ధాంజలి కాదు ఇది ఒక హెచ్చరిక, ఇది ఒక ఉద్యమ నినాదం, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే, కురుమయ్య మృతితో చెలరేగిన ఆవేదన ఒక ఉగ్ర ఉద్యమంగా మారడం ఖాయం. నిర్వాసితుల సహనానికి ఇది అంతిమ పరీక్ష, ఉద్యోగం దానం కాదు హక్కు ఆ హక్కు సాధించే వరకూ ఈ ఉద్యమం ఆగదు. ఈ కార్యక్రమంలో గోవిందు, రంగస్వామి, గుమ్మడం సుధాకర్ శ్రీకాంత్, యస్. శ్రీనివాసులు, యం.దామోదర్, ఉత్తరాయ గౌడ్, పురుషోత్తం, రాఘవేంద్ర, శ్రీనివాసులు, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య లో ఘనంగా ముందస్తు హోళీ వేడుకలు

- విద్యార్థుల కేరింతలు , ఉపాధ్యాయుల సంబరాలతో మార్మోగిన శ్రీ చైతన్య ప్రాంగణం

**వెల్గటూర్ మార్చి 2( నేషనలిస్ట్ వాయిస్ )**

మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో హోలీ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ వసంత ఋతువులో వచ్చే మార్పుల వల్ల పిల్లలకి వైరల్ ఫీవర్, జలుబు లాంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున పసుపు, కుంకుమ, మోతుకు పువ్వుతో తయారుచేసిన సహజ రంగులతో హోలీ ఆడడం వల్ల పిల్లలకి ఆయుర్వేదిక వైద్యం లాగా ఉపయోగపడుతుందని తెలిపారు. కాలక్రమేణ సమాజంలో వస్తున్న మార్పుల వల్ల ప్రతి పండుగ రూపు రేఖలు మారి పోయి కృత్రిమ రంగులు వాడడం వల్ల నీరు, భూమి అన్ని కలుషితం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, రాజేష్, సమత, వనజ, ఆండాళ్, రజిత, సంధ్య, మల్లీశ్వరి, రజిత, అంజలి, మంజు భార్గవి, అనూష, సాహితి, శిరీష, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస, అనిత, కీర్తి విద్యార్థిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# విద్యా విజ్ఞాన యాత్రలు... ప్రత్యక్ష అభ్యాసనాలు

**వెల్గటూర్ మార్చి2( నేషనలిస్ట్ వాయిస్ )**

వెల్గాటూర్ మండలంలోని పాశిగామ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, విద్య, విజ్ఞాన, వినోదయాత్రలో భాగంగా కాకతీయుల రాజధాని అయిన ఓరుగల్లు పట్టణాన్ని సందర్శించడం జరిగింది. విద్యార్థులు కాకతీయ రాజుల కట్టడాలను, ప్రపంచ వారసత్వ సంపదగా నిలిచిన రామప్ప దేవాలయం, లక్నవరం తీగల వంతెన మరియు దీపం , ఓరుగల్లు కోట కాకతీయ శిలా తోరణాలను, వేయి స్తంభాల గుడిని సందర్శించడం జరిగింది.రామప్ప దేవాలయంలోని రాతి స్వరాలు పలికే శిల్పకళాకు విద్యార్థులు ఆశ్చర్య పోవడం జరిగింది.





అదేవిధంగా కాకతీయుల కోట తెలంగాణకే తలమానికంగా నిలిచిన తోరణం, వేయి స్తంభాల గుడిని సందర్శించి, ప్రాచీన భారత వారసత్వ శిల్పకళకు, నీటిపై తెలియాడే ఇటికలను చూసి చాలా ఆసక్తిని వ్యక్తపరచడం జరిగింది.ఇటువంటి విహార విద్య విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలతో పాటు ప్రాచీన వారసత్వం పై ఆసక్తి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తాయని ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్,ప్రణీత,రజిత,పాఠశాల సహాయకులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యాపేట డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య

**నేషనలిస్ట్ వాయిస్ /తుంగతుర్తి**

తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు గత పది రోజులుగా వికారాబాద్ జిల్లా, అనంతగిరి హిల్స్ లో జరుగుతున్న రాజకీయ శిక్షణ కార్యక్రమాల ముగింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటిబినర్సయ్య వారి కుటుంబ సభ్యులు.



# మాదిగలకు కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సీటు కేటాయించాలి!!

లిలోక్ సభ సీట్లలో మాదిగలకు ఒక్క స్థానం ఇవ్వకుండా మోసం

చేసిన కాంగ్రెస్ పార్టీలి

రాజ్యసభలోనైన ఇవ్వకుంటే బొంద పెడతాం!!.

ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయిన రెండు రాజ్యసభ సీట్లలో కాంగ్రెస్ పార్టీ ఒకటి కచ్చితంగా మాదిగలకు కేటాయించాలని రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కళాశాల ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జాతీయ నాయకులు మంద నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మాట్లాడుతూ.. ఈ ఏప్రిల్ నెలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు అభిషేక్ సింగ్వి మరియు సురేష్ కుమార్ రెడ్డిల పదవి కాలం ముగియడంతో రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీలు ఏర్పడుతున్నాయని వాటి భర్తీకి ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ విడుదల అయిందని ఈనెల 16న ఆ రెండిటికీ ఎన్నిక జరగనుందని అందులో ఒకటి తెలంగాణలో అత్యధిక జన సంఖ్య గల మాదిగలకు కచ్చితంగా కేటాయించాలని అన్నారు. తెలంగాణలో మూడు లోక్ సభ స్థానాలు ఎస్సీ రిజర్వుడు ఉంటే అందులో ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఈ రాజ్యసభ స్థానాలలోనైనా ఒకటికి మాదిగలకు కేటాయించి చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల మాదిగలను మోసం చేసిన పార్టీలకు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుందని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ఎన్నో సందర్భాలలో మాట్లాడుతూ మాదిగ జాతి నా ఎదుగుదలకు ఎంతో సహకరించారని వారి పట్ల నేను చిత్తశుద్ధితో ఉంటానని ప్రగల్బాలు పలుకుతూ లోక్ సభ స్థానాలలో మాత్రం ఒక్కటి కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగ జాతికి కేటాయించకుండా పార్లమెంటులో మాదిగలకు ప్రాతినిధ్యం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుండి లోక్ సభలో ముగ్గురు తన రెడ్డి కులస్తులు ఉన్నా కూడా ఖాళీ అయిన రాజ్యసభ సీట్లలో ఒకటి రెడ్డిలకు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాడని




ఆ స్వార్థపర ఆలోచన మానుకొని తను అన్యాయం చేసిన మాదిగ జాతికి రాజ్యసభలో సీటు కేటాయించి తన తప్పును సరిదిద్దుకోవాలని హితబు పలికారు.మునుపెన్నడు మాదిగ జాతికి పార్లమెంటులో అవకాశం లేని సందర్భం లేదని గత ప్రభుత్వాల హయాంలో ప్రతి సందర్భంలో పార్లమెంటులో మాదిగ ప్రాతినిధ్యం ఉన్నది కానీ రేవంత్ రెడ్డి హయాంలోనే మాదిగలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు.కనీసం ఈ రాజ్యసభలోనైనా సీటు ఇవ్వకుంటే రేపు ఏ మొహం పెట్టుకొని మాదిగల వద్దకు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వస్తుందో చూస్తామని మాదిగల ఆవేదనకు, ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో 40 సీట్లకు పైగా ఉన్న శాసనమండలిలో కూడా లేదని మాదిగలకు ఒక్క సీటు కూడా లేదని ఈ మధ్య కాంగ్రెస్ పార్టీ 5 ఎమ్మెల్సీ సీట్లను భర్తీ చేస్తే అందులో ఒకటి కూడా మాదిగలకు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఈ రాజ్యసభ సీట్లలో ఒకటి కేటాయించి మాదిగలకు చేసిన మోహన్ సార్ తిప్పుకోవాలని అన్నారు. ఈ విలేకరుల మొలకలపల్లి పరుషరాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, వర్మ మాదిగ ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా బండారి విష్ణు మాదిగ, అజయ్ మాదిగ కొమ్ము గోపాల్ మాదిగ, గడ్డ మిది రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున్ నాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన

గ్రామ సర్పంచు మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**


చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున నాయుడు కుమార్తే వేదశ్రీ (పాప) కు అనారోగ్యం తో గత కొన్ని రోజుల క్రితం నుంచి స్టార్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ కింద వైద్యం చేయించుకొని స్వగ్రామానికి వచ్చిన అనంతరం విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నరేష్ గౌడ్, సుకుమార్, దర్గయ్య, కార్యకర్తలతో కలిసి మల్లికార్జున నాయుడు కుటుంబాన్ని పరామర్శించి మానవత దృక్పథం తో పాప ఇతరాత్ర ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. ఇకపై ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని మా పరంగా మరియు ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు అయినా తప్పకుండ చేస్తామని మల్లికార్జున్ నాయుడు కుటుంబానికి హామి ఇచ్చారు. గ్రామంలో ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా చూసుకుంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, అనంత నరేష్ గౌడ్, బిట్టు, సుకుమార్, మోహన్ గౌడ్, దర్గయ్య, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బోరు మోటారును బిగించి నీటి సమస్యను తీర్చిన లకావత్ సైదులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 02**

8వ డివిజన్, వై యస్ ఆర్ నగర్, కొత్త డబుల్ బెడ్ రూమ్ ఖమ్మం కార్పొరేషన్ ఖమ్మం జిల్లా.బోరు మోటర్ బిగించిన కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ .వేసవి కాలంలో నీటి సమస్య దృష్ట్యా ముందస్తు చర్యలో భాగంగా మరమ్మతులు డబుల్ బెడ్ రూమ్ నివాసులకు మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టిన సైదులు .8 డివిజన్ పరిధిలోని వైయస్సార్ నగర్ కొత్త డబుల్ బెడ్ రూమ్ నివాసులకు మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వేసవికాలం దృష్ట్యా ముందస్తు జాగ్రత్తతో డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ బోరు మోటర్ బిగించారు. నిరుపయోగంగా ఉన్న బోరు రీ ప్రెస్ చేవించి రానున్న వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా ఈ చర్యలు తీసుకున్నారు. ఈ బోరు ఉపయోగంలో రావటం వల్ల స్థానిక నివాసులకు మరియు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నీటి సమస్య లేకుండా పోయింది. ఈ సందర్భంగా స్థానిక నివాసులు విద్యార్థులు కార్పొరేటర్ సైదులు కి కృతజ్ఞతలు తెలిపారు.





## సహజసిద్ధమైన రంగులతో హోళీ సంబరాలు జరుపుకోవాలి - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

- హోళీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులను కలిగించకుండా జరుపుకోవాలి...

- బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు...

- ప్రత్యేక బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు...

**( నేషనలిస్ట్ వాయిస్ ) మార్చి 02, పినపాక ప్రతినిధి.**



హోళీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శు భాకాంక్షలు తెలిపుతూ హోలీ పండుగను సాంప్రదా యబద్ధంగా,పరస్పర గౌరవంతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా ప్రశాంత వాతా వరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. హోళీ వేడుకల సందర్భంగా సహజసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని, హానికరమైన రసాయనిక రంగులను వాడకూడదని సూచించారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించే విధంగా బలవంతంగా రంగులు చల్లడం,నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని హెచ్చరించారు.ప్రార్థనా మందిరాలు,ప్రజా ప్రదేశాలు, రహదారులపై వాహనదారులకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని తెలిపారు.ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇందుకోసం షీ టీమ్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ప్రధాన కూడళ్లలో మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పండుగ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత వాహనాలను అతివేగంగా నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లకూడదని,చిన్నపిల్లలను అటువంటి ప్రదేశాలకు తీసుకెళ్లరాదని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో,సురక్షితంగా హోళీ పండుగను జరుపుకొని పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

## వనపర్తి 13వ వార్డులో సాయి భార్గవి సూపర్ మార్కెట్ ప్రారంభం!!

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనపర్తి మున్సిపల్ చైర్మన్!!

- 13వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి పరశురాం!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి టౌన్ 13వ వార్డులో సాయి భార్గవి సూపర్ మార్కెట్ ప్రారంభానికి సూపర్ మార్కెట్ ఓనర్ భార్గవి శేఖర్ ఆహ్వానం మేరకు వనపర్తి మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్.. పుట్టపాకల మహేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి పరశురాం 13వ వార్డు కౌన్సిలర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులు ఇలాంటి వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటే ఉద్యోగ అవకాశాలు లేకపోయినా తన స్వయంకృషితో జీవనం కొనసాగించవచ్చని వారు పేర్కొన్నారు ప్రతి యువకులు ఏదో ఒక రంగంలో రాణించాలని ఖాళీగా ఉండ రాదని వాళ్లు తెలిపారు కార్యక్రమంలో కాలనీవాసులు వాళ్ల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





## హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 02**



రంగుల పండుగ హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను. ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని నామ కోరుకున్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ అంకిత్, ఐ ఏ ఎస్, ని మర్యాద పూర్వకంగా కలిసిన దోసపాటి

**( నేషనలిస్ట్ వాయిస్ ) మార్చి 02, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గౌ!!శ్రీ!!అంకిత్ ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు..



## కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల్లో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం బ్యూరో ( నేషనలిస్ట్ వాయిస్ ) మార్చి 02**

ఖమ్మం: కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాల్గొన్నారు. నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.వేడుకల్లో కార్డినల్ పూల అంతోని, ఖమ్మం మతపీఠాధిపతి సగిలి ప్రకాష్ లను ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్రైస్తవ మతానికి ప్రపంచవ్యాప్తంగా విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి చిన్న స్వతంత్ర దేశమైన వాటికన్ సిటీ క్రైస్తవ మతానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందన్నారు. ప్రపంచ కాథలిక్ విశ్వాసులను ఏకతాటిపైకి తెచ్చే కేంద్రంగా వాటికన్ నిలుస్తోందని, శాంతి, ప్రేమ, సేవా భావాలే క్రైస్తవ మత ప్రధాన సందేశమని వివరించారు. కరుణగిరి పుణ్యక్షేత్రం కూడా ఆ ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతిబింబంగా జిల్లాలో విశ్వాసులను ఆకర్షిస్తోందని ఎంపీ అన్నారు. మన తెలుగు వ్యక్తి పూల అంతోనీకి కార్డినల్ గా అవకాశం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. ఆయనను సత్కరించారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో. ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మార్కెట్ చైర్మన్ హరినాధ బాబు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, కౌన్సిలర్లు ఏనుగు స్వర్ణ, దివ్య తదితరులు పాల్గొన్నారు.



# కరుణగిరి ఉత్సవాల సందర్భంగా బహిరంగ మహా ప్రదర్శన

## - ఏసుప్రభు తిరు స్వరూప వాహన యాత్ర

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 02**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కరుణగిరి పుణ్యక్షేత్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.నిన్న బహిరంగ మహా ప్రదర్శన నిర్వహించారు యాత్ర ఏర్పాటులను పర్యవేక్షించిన ఖమ్మం సెయింట్ జోసెఫ్ విచారణ గురువులు తలపనేని అంతోని జాన్ మజ్జుకొని విచారణ గురువులు గురుముచ్చు సురేష్ లు.మార్చి 2న కరుణగిరి ఉత్సవాల ముగింపు ఈ ముగింపు ప్రార్ధన వేడుకలకు సీబీసీఐ జాతీయ అధ్యక్షులు హైదరాబాద్ అగ్ర పీఠాధిపతి కార్డినల్ పూల అంతోని హాజరవుతారని తెలిపినారు. కరుణగిరిలో కొనసాగిన ప్రత్యేక క్రీస్తు బోధ ప్రార్ధనలునేడు ప్రత్యేకంగా పూజ ప్రార్ధనలు చేసిన కరుణగిరి పుణ్యక్షేత్ర నిర్మాణ అపర కృషివలుడు విశ్రాంత బిషప్ మోస్ట్ రెవరెండ్ పాల్ మైపన్.ఈ సందర్భంగా విశ్రాంత బిషప్ పాలు మైపన్ ని ప్రస్తుత బిషప్ సగిలి ప్రకాష్ స్వాగతం పలికి ఆహ్వానించి వారిని సన్మానము చేసినారు.వీరి వెంట వికారి జనరల్ తప్పేట శౌరి కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జార్నెస్ అసిస్టెంట్ ఫాదర్ అంతోని మేత్రాసన ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఐజాక్ కొమ్ము అంతోని ఫాదర్ జయరాజు తదితర పాదర్లు కమిటీ సంఘ పెద్దలు సన్మానము చేసినారు.ప్రార్ధనలలో బోధించిన మాజీ బిషప్ మైపను పౌలు ఖమ్మం ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తం పుణ్యక్షేత్రముగా తీర్చి దిద్దడానికి ఎంతో కృషి చేయవలసి వచ్చినది అని అనేకమంది కులాలకు మతాలకు అతీతంగా విరాళాలు ఇచ్చి అభివృద్ధి చేశారని ఇంకా చేయవలసినది ఎంతో ఉండదని తెలిపినారు.ఇది అంత ఆ ప్రభువు దయాలని సాధ్యం అయినదని ఆయన సాక్ష్యం ఇచ్చినారు. ఏసుప్రభు కృప శాంతి సమాధానాలు ప్రతి పనికి ప్రతి ఆలోచనకు మార్గ చూపరీ అని బోధించినారు.ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లకు క్రీస్తు ప్రభువు ప్రేమ సహనము శాంతి కరుణ కటాక్షాలే పరిష్కారము అని ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధలు పాటించాలని కోరినారు.సోమవారం పూజ సందర్భంగా పాటలను వాయిద్యాల ను కరుణగిరి బృందం వారు ప్రదర్శించినారు.వీరితో పాటు వివిధ కమిటీలలో పనిచేసిన వారు కొమ్ము అంతోని యాంజిలో ఫాదర్ యాంజిలో ఫాదర్ ఏలియాస్ సెమినారి బ్రదర్ లు సిస్టర్ లు యానిమేటర్లు వాలంటీర్లు స్వచ్ఛందంగా ఈ యొక్క ఏర్పాట్లు కూడా పరిశీలిస్తూ ఉన్నారు. రెండు విధాలుగా పాటలు గ్రూపు డాన్సుల వారికి బహుమతులు ప్రకటించిన వారు. తిమ్మారాపేట విచారణ వారికి ప్రథమ బహుమతి కరుణగిరి వారికి ద్వితీయ బహుమతి ఆళ్లపల్లి తృతీయ బహుమతులు లభించినాయి.విద్యాసంస్థలకు నిర్వహించిన పోటీలలో మొదటి బహుమతి మధిరకు చెందిన సెయింటు ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారికి రెండో బహుమతి ఖమ్మం రమణ గుట్ట సెంట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం వారికి మూడో బహుమతి ఖమ్మం నాయుడుపేట బాలజ్యోతి రెమిడీల్ స్కూలు వారికి లభించినది.ఈ బహుమతులతో పాటు రేపు కోలాట






పోటీలు నిర్వహించి అందరికీ ఒకే వేదిక మీద బహుమతులు ఇవ్వబడతాయి అని తెలిపినారు.అనంతరం ఖమ్మం జిల్లా వాసులు బుర్రకథ ప్రదర్శించినారు. వారికి కమిటీ సభ్యులు సన్మానము చేసినారు.

## పినపాక నియోజకవర్గంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు తక్షణం కేటాయించాలని మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ డిమాండ్

**( నేషనలిస్ట్ వాయిస్ ) మార్చి 02, పినపాక ప్రతినిధి.**

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ కి ఆమె వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో అనేక ఇళ్లు మంజూరై పూర్తి అయినప్పటికీ, చాలా ఇళ్లు ఇంకా పంపిణీ చేయకుండా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.మండలాల వారీగా వివరాలు:బూర్గంపాడు మండలం: 206 ఇళ్లు మంజూరు కాగా, 147 పంపిణీ చేశారు. 59 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.అశ్వాపురం మండలం: 330 ఇళ్లు మంజూరు కాగా, 88 మాత్రమే పంపిణీ చేశారు. 242 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.మణుగూరు మండలం: 300 ఇళ్లు మంజూరు కాగా, 200 పంపిణీ చేశారు. 100 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.పినపాక మండలం: 173 ఇళ్లు మంజూరు కాగా, 120 పంపిణీ చేశారు. 53 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.గుండాల మండలం: 320 ఇళ్లు మంజూరు కాగా, కేవలం 42 ఇళ్లు మాత్రమే పంపిణీ చేశారు. మిగిలినవి ఇంకా ఇవ్వలేదు.పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడం వల్ల అనేకమంది నిరుపేదలు ఇల్లు లేక ఎండలో ఎండి, వానలో తడిసి, చలిలో వణుకుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే గతంలో పినపాక నియోజకవర్గంలో గోదావరి వరదల వల్ల ఇళ్లు కోల్పోయిన బాధితులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వెంటనే పూర్తి అయిన ఇళ్లను అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా పంపిణీ చేయాలని ఆమె జిల్లా అధికారులను కోరారు.



## ముసలిమడుగు గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేత

### - ప్రజాభవన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

**( నేషనలిస్ట్ వాయిస్ ) మార్చి 02,పినపాక ప్రతినిధి.**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని చెరువు సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ముసలిమడుగు గ్రామానికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారానికి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ప్రజాభవన్‌లోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.గ్రామంలో మౌలిక వసతుల లోపం, రహదారి సమస్యలు, తాగునీటి ఇబ్బందులు మరియు ఇతర అభివృద్ధి పనులపై సమస్యలను పరిష్కరించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటామని యం ల్ ఏ, హామీఇచ్చారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పూణెం సురేందర్, ఉప సర్పంచ్ కుమారి మరియు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.



# బెల్ట్ షాప్ నియంత్రణపై కలెక్టర్ కు వినతిపత్రం

**( నేషనలిస్ట్ వాయిస్ ) మార్చ్ 02, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కు సోమవారం బెల్ట్ షాపులు నియంత్రణ పై భారతీయ జనతా పార్టీ జిల్లా నాయుకులు చుక్కపల్లి బాలాజీ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో వందల్లో మద్యం బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లాగ ఏర్పడ్డాయని అన్నారు..గుడి బడి అని తేడా లేకుండా కిరాణా షాపుల్లో,టి. దుకాణాల్లో,హోటల్లో ఎక్కడ పడితే అక్కడ ఉదయం నుంచి రాత్రులు 12 గంటల వరకు బెల్ట్ షాపులు తెరిచి ఉంచటం వలన గొడవలు జరుగుతున్నాయని,అనేక కుటుంబాలు, రోడ్డున పడి బుగ్గిపాలవుతున్నాయని గ్రామ ప్రజలకి అసౌకర్యం కల్పిస్తున్న మద్యం బెల్ట్ షాపులు,విద్యార్థులు బడికి వెళ్లే మార్గంలొ మద్యం బెల్ట్ షాపులు ఉండటం వలన బడికి వెళ్లే విద్యార్థులు చెడు మార్గం పట్టే అవకాశం ఉంటుంది అని అన్నారు..కావునా గ్రామ ప్రజల విద్యార్థుల మనోభావాలు దృష్టిలో ఉంచుకొని మద్యం బెల్ట్ షాపుల నియత్రనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ... త్వరలో మద్యం షాపుల నిర్మూలనకై దశల వారి ఉద్యమం చెప్పడతామని తెలిపారు.



# ఆర్థిక సహాయం అందజేసిన: మారయ్య

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 2**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కి చెందిన కొలుగూరి వెంకటేష్ సాగర్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. మృతునికి భార్య కూతురు,కుమారుడు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు1వ వార్డు ఇంచార్జ్ కల్లెట్ల చంద్రకళ మారయ్య సాగర్ మృతుని కుటుంబానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.కార్యక్రమంలో బూతు ఇంచార్జ్ ధోటి శివ,బోయపల్లి రోశయ్య,మోగదాల దశరథ,వెంకన్న,శేఖర్,కల్లెట్ల వేణు,మారయ్య, బిక్షమయ్య, శ్రీకాంత్, కొలుగూరి ఆంజనేయులు,చందా రమేష్,మొగుదాల వెంకన్న, శీను,రమేష్,జాల వెంకన్న,జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో హోలీ సంబురాలు

### - రంగులు పూసుకుంటూ హోలీ వేడుకలలో విద్యార్థుల ఎంజాయ్

**-ఖమ్మం బ్యూరో ( నేషనలిస్ట్ వాయిస్ ) మార్చి 2**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో జరిగాయి. పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఒకరికొకరు సాంప్రదాయ రంగులు పూసుకొని రంగుల పండుగ లో ఎంజాయ్ చేశారు. తరతరాలుగా వస్తున్న హోలీ రంగుల వేడుకలలో చిన్నారులు పాఠశాలలో ఈ సంవత్సరం కూడా సంప్రదాయాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి మన భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలలో రంగుల కేలి హోలీ పర్వదినానికి ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు. అలనాడు బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల సంబరాలు నిర్వహించిన సాంప్రదాయాన్ని ప్రతి ఏటా సాంప్రదాయంగా జరుపుకుంటున్నారు అని తెలిపారు. ఈ హోలీ సంబరాల లో రసాయనిక రంగులను వాడడం ఆరోగ్యానికి హానికరమని, అందుకే సాంప్రదాయ మరియు సహజ రంగులను హోలీ వేడుకలలో ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# నూతన ఆరోగ్య పథకం ఇ హెచ్ ఎస్. విధి విధానాలు వెంటనే విడుదల చేయాలి

### ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ విధివిధానాల ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి ప్రభుత్వం మాట నిలుపుకోవాలి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 02**

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. సోమవారం పెన్షనర్స్ భవన్లో జరిగిన ఖమ్మం నగర శాఖల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర కార్యదర్శిగా ఖమ్మం జిల్లా నుండి ఎన్నికైన దుబ్బాకుల శ్రీనివాసరావు అభినందన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ నూతన ఆరోగ్య పథకంలో భాగంగా వైద్య చికిత్స నిబంధనల అమలు జీవోలను విడుదల చేయాలని అదే విధంగా పెన్షనర్ల పెండింగ్ బకాయిల కోసం ప్రతినెలా ప్రభుత్వం విడుదల చేస్తున్న 700 కోట్లు ఏమాత్రం సరిపోనందున ప్రతినెల 1500 కోట్లు విడుదల చేసి పెన్షనర్ల దీర్ఘకాలిక బకాయిల చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెలలో అసెంబ్లీ సమావేశాలు జరగనున్నందున పెన్షనర్ల ఆందోళనకు తావు లేకుండా సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ మరియు ఖమ్మం నగర నాలుగు శాఖల బాధ్యులు కలిసి దుబాకుల వెంకటేశ్వర్లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ నాయకులు ఆర్ వెంకటనారాయణ ఎస్ పూర్ణచంద్రావు పి సాంబశివరావు ఆర్ దుర్గా దేవి టి జనార్దన్ కాజా మొయినుద్దీన్ ఉపేందర్ రావ్ జానయ్య తో పాటు ఖమ్మం నగర శాఖల నాయకులు పి బసవరావు యు వెంకటేశ్వర్లు సిహెచ్ బాబు ఆదినారాయణ నాగేశ్వరరావు రాధాకృష్ణ రమేష్ రమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.









# గాంధీజీ ఫౌండేషన్ వారి 27వ నెల సరుకుల పంపిణీ

## వసంతం వచ్చే.. రంగులు తెచ్చే.. నేడే హోలీ

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 2**

భారతదేశంలో అత్యంత ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగలలో హోలీ ఒకటి.వసంత ఋతువుకు స్వాగతం పలుకుతూ,చెడు మీద మంచి విజయం సాధించిన దినంగా ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తారు.రంగుల క్రీడ, స్నేహబంధాల పునరుద్ధరణ, సామరస్య భావం ఇవన్నీ హోలీ ప్రత్యేకతలు. పౌరాణిక ప్రాధాన్యంహోలీకి ముందు రోజు రాత్రి "హోలికాదహనం" నిర్వహిస్తారు.ఇది ప్రహ్లాదుడు భక్తిని సూచిస్తుంది. అసురరాజు హిరణ్యకశిపుడు తన కుమారుడైన ప్రహ్లాదుడిని విష్ణుభక్తి వదలమని ఒత్తిడి చేశాడు.కానీ ప్రహ్లాదుడు తన భక్తిని విడిచిపెట్టలేదు. హిరణ్యకశిపుడి చెల్లెలు హోలిక అగ్నిలో కాలిపో అని వరం కలిగినదై ప్రహ్లాదుడిని అగ్నిలో కూర్చోబెట్టింది. చివరికి హోలిక దహనమై, ప్రహ్లాదుడు కాపాడబడ్డాడు. ఇది చెడుపై మంచి గెలిచిన సూచికగా భావిస్తారు.ఆనందాల వెల్లువతో రంగులతో ఆడుకుంటారు. గులాల్,రంగు నీటితో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ సంతోషంగా గడుపుతారు. హోలీ పండగ రోజు చిన్నా,పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి పండుగను ఆస్వాదిస్తారు. స్నేహబంధాలను బలోపేతం చేసుకుంటారు. హోలీ అనగానే మనకు గుర్తుకు వచ్చేది పల్లెల్లో చిన్నపిల్లలు పెద్దవారు కోలాట కట్టలతో ఇల్లు ఇల్లు తిరుగుతూ "కాంకమయో కాముడు వచ్చిండు" ఇతరులపై కొంటె పాటలు పాడుతూ సరదాగా తిరుగుతూ ఉంటారు. హోలీ పండుగ సందర్భంగా పాటలు,నృత్యాలు పండుగకు మరింత ఉత్సాహాన్ని తీసుకొస్తాయి.హోలీ పండుగ మనలో ఐక్యత, ప్రేమ,సహనం వంటి విలువలను పెంపొందిస్తుంది. రంగుల మధ్య ఆనందాన్ని పంచుకుంటూ,మన జీవితాలను కూడా సంతోషరంగులతో నింపుకోవాలని హోలీ తెలియజేస్తున్నది.



## మేడి బావి బండ వడ్డెర కులస్తుల జీవనోపాధిని కాపాడాలి

**నేషనలిస్ట్ వాయిస్ ఆలేరు మండలం శ్రీజ మార్చి 02**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం గొలనుకొండ వడ్డెర కులస్తుల జీవనోపాధిని కాపాడాలని కోరుతూ,సోమవారం ఆలేరు తహశీల్దార్ ఆంజనేయులు కు వడ్డెర కులస్తుల రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో గల సర్వేనెంబర్ 45 మేడి బావి బండ వద్ద ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్, కొంతమంది గ్రామ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నారని,మేడి బావి బండ పై,తాత ముత్తాతల నుండి బండ కొట్టుకుంటూ 20 మంది కుటుంబాలు జీవన ఉపాధి పొందుతున్నందున మేడి బావి బండ పై పెట్టే ప్రయత్నాలను నిలుపువేయాలని వినతిలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంగం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు,రాష్ట్ర కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కో అంజయ్య,రాష్ట్ర నాయకులు ఎత్తరి గణేష్,జిల్లా అధ్యక్షులు పల్లపు బాలయ్య,మండల అధ్యక్షులు మార్ల సత్తయ్య, దిలావర్పూర్ సర్పంచ్ అంజయ్య,కొమ్మరాజుల వెంకటేష్,గొలనుకొండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**



శ్రీ వేణుగోపాల్ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం నాడు భక్తజనుల నయ నా నందకరంగా జరిగిందని శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవాలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. సోమవారం ఉదయం స్వామివారికి అర్చక బృందం చే విశేష పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు గద్దె అనురాధ స్వామివారిని దర్శించుకొని , మండల వ్యవసాయాధికారి వి హరీష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడ్డ వ్యవసాయ ప్రదర్శనశాలను, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార పదార్థ ఉత్పత్తులను సందర్శించారు. సా యంత్రం గం 5-30 నిమిషములకు శ్రీ వేణుగోపాల స్వామి వారు మంగళ వాయిద్యములతో, ఛత్ర చామరాది, ఆందోలికలతో, మేళ తా లములతో గ్రామములో తిరువీధులు వేంచేయుచూ కళ్యాణమండపం ప్రవేశించారు. రాత్రి 9 గంటలకు శ్రీమాన్ పరాశర వెంకట రమణాచార్యుల ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. అనంతరం స్వామివారు గరుడ వాహన రూ డు లై ఆలయ ప్రవేశం చేశారు. ఈ కార్య క్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీమతి కావూరి శశిరేఖ, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చెరు కూరి రాజేశ్వరరావు, ఏఎంసీ కమిటీ చైర్మన్ శ్రీమతి రేగళ్ల లక్ష్మి అనిత, పార్టీ నాయకులు దేవ భక్తుని సీతారాం ప్రసాద్, రేగళ్ల వీరారెడ్డి, గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, వడ్లమూడి రాజ శేఖర్, పామర్తి కొండలరావు, వనమా చిన్న అనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు,

### ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం మున్సిపల్ చైర్మన్: డాక్టర్ కోడి శ్రీనివాసులు.

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 2**

రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 27 నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని,నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని,ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు.గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని,ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్ భార్గవ్,పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య,బోడ సాయిరామ్,బుషిపాక యాదగిరి,బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.







## కరీంనగర్ ఫిలిం భవన్‌లో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం 250 గజాల ఇంటి స్థలాలపై ఐక్య డిమాండ్

**కరీంనగర్, మార్చి 2 ( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం మరియు నెలవారీ పెన్షన్ మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, కేసులు నమోదు కాకపోయినా నిజమైన ఉద్యమకారులను లబ్ధిదారులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇళ్ల స్థలాల కేటాయింపుకు ప్రత్యేక మంత్రివర్గ ఉపసంఘ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డాక్టర్ జనగామ రవి, గోగు రాజిరెడ్డి, సాత్తురి రాజేశం, నల్లకొండిల్ల రాజేశం, కంచన రవి, బందెల సంపత్, బెజ్జాల ప్రభాకర్, సీమా సీను, కొంతం యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో పలువురు నాయకులు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించి గడువుతో అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు కాకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.అలాగే తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కూడా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేసిన విషయాన్ని సమావేశంలో ప్రస్తావించారు. ఉద్యమకారులందరికీ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

పదవ తరగతి విద్యార్థులు పక్కా ప్రణాళికతో చక్కగా చదువుకుంటూ పబ్లిక్ పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి పి విడిఎల్ నరసింహారావు సోమవారం నాడు విద్యార్థుల ఉద్దేశించి అన్నారు. సోమవారం నాడు గంపలగూడెం మండలం, నెమలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను పివిడిఎల్ నరసింహారావు సందర్శించారు. విద్యార్థుల చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రం, సిఆర్పి అచ్చారావు, ఉపాధ్యాయురాలు కరుణశ్రీ పాల్గొన్నారు.



## పాశమైలారం పారిశ్రామిక ఎస్టేట్ లో భద్రత అవగాహన 55 వ ర్యాలీ

### 55వ జాతీయ భద్రత దినోత్సవం వేడుకలను ఇన్స్పెక్టర్ శ్రీవిద్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో

**పటాన్ చెరు / నేషనలిస్ట్ వాయిస్ :**

సంగారెడ్డి జిల్లా,పటాన్ చెరు నియోజకవర్గం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పాశమైలారం పారిశ్రామక స్టేట్ లో పరిశ్రమల ఇన్స్పెక్టర్ శ్రీవిద్య, డిప్యూటీ ఇన్స్పెక్టర్ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో 55వ జాతీయ భద్రత దినోత్సవం వేడుకలను మరియు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు, అనంతరంఇరువురు మాట్లాడుతూ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతంగా చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు, భద్రత నియమాలు మరియు నిబంధనాలను కచ్చితంగా పాటించాల్సిన ప్రాముఖ్యతను వివరించారు, ఎటువంటి రాజులేకుండా భద్రతను అమలు చేయాలని అన్నారు, సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించడం మరియు ప్రమాదాల నివారణలో యజమాన్యం మరియు కార్మికులు ఇద్దరు సమాన బాధ్యతను వహించాలని అన్నారు, సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను నిర్మించే దిశగా సమిష్టి బాధ్యత యొక్క బలమైన సందేశంతో ర్యాలీని నిర్వహించడం ముగించడం జరిగిందని అన్నారు.




## పటాన్‌చెరు సర్కిల్46లో సిఎంసి కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**పటాన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

పటాన్‌చెరు సర్కిల్46, ఎస్ఎల్పీ జోన్, సిఎంసి పరిధిలోని పలు ప్రాంతాల్లో కమిషనర్ జి. సృజన మేడమ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు డంపింగ్ యార్డ్‌ను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. ఈ తనిఖీలో డీఈఈ, ఏఈఈ, గ్రూప్× ట్రైనీ అధికారి, పారిశుద్ధ్య సిబ్బంది, రామ్‌కీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, వ్యర్థాల నిర్వహణ విధానం, ఆర్ & బి రహదారుల నిర్వహణ స్థితిని కమిషనర్ సమీక్షించారు. అలాగే ఐఏఎల్ఏ ప్రాంతాన్ని పరిశీలించి పారిశుద్ధ్య లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐఏఎల్ఏపై జరిమానా విధించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా, వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్ చేపట్టేలా, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.







# మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయం

**( నేషనలిస్ట్ వాయిస్ ) మార్చి 02, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించిన ఎమ్మెల్యే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు...ప్రతి ఒక్క రోగిని స్వయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు...ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను, ఇటీవల ప్రసవించిన తల్లులను కలిసి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తాజాగా జన్మించిన శిశువును ఆశీర్వదించారు...అనంతరం ఎక్స్‌రే విభాగం, ల్యాబ్‌ను పరిశీలించి అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.. ఆసుపత్రిలోని బీపీ పరికరంతో స్వయంగా బీపీ పరీక్ష చేయించుకుని సిబ్బందితో మాట్లాడారు. పేషంట్ల సౌకర్యార్థం అదనంగా లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు...ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో...మండల అధ్యక్షులు పిరినాకి నవీన్,కోర్స ఆనంద్,సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్,గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత,గుట్ట మల్లారం ఉప సర్పంచ్సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం కృషి అవసరం

**పెద్దపల్లి జిల్లా, మార్చ్ 2 ( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**



రాజకీయ రంగస్థలంలో తరచుగా ఒక్కో పార్టీ నుంచి మరొక పార్టీలోకి నాయకులు మారుతూ ఉంటారు. నిన్న ఒక వాగ్దానం, ఈ రోజు మరో ప్రకటన. నిన్న విమర్శించిన విధానమే ఈ రోజు పొగడబడుతుంది. ఇది ప్రజల ముందు కొత్త రూపం ధరించడం, రాజకీయ వ్యూహాల పేరుతో జరుగుతున్న మార్పు, లేక అధికారాన్ని సంతృప్తిగా పొందే ప్రయత్నమా అనే ప్రశ్నలు సామాన్యుల మనసులో నెలకొంటున్నాయి.రంగులు మార్చడం సులభం, కానీ ప్రజల జీవితంలో నిజమైన మార్పు రాకపోతే రాజకీయ మార్పు అర్థం ఏమిటి? రైతు కష్టం, కూలీల కడుపు, ఉద్యోగార్థుల ఆవేదన ఇవి అదే స్థితిలో ఉంటే, కొత్త రాజకీయ రంగు ప్రజలకు వెలుగును ఇవ్వదు.సమాజంలో నిజమైన మార్పు ప్రజల చైతన్యం ద్వారా మాత్రమే వస్తుంది. ఓటు అనే ఆయుధంతో ప్రజలు ప్రభుత్వాలను మారుస్తారు, హక్కులు రక్షిస్తారు. రాజకీయ రంగులు మారినా, గుణం, విధానం, విలువలకే ప్రాధాన్యత ఇవ్వకపోతే ప్రజల బతుకు మారదు. నిజమైన మార్పు నినాదంలో కాదు, నిర్వాహణలో, పాలనలో, ప్రజల సంక్షేమం సప్పుడు అది ఇంకా పూజ పై దృష్టి పెట్టడంలో ఉంటుంది.ప్రతి ఎన్నిక తర్వాత వచ్చే కొత్త రాజకీయ రంగులు కేవలం తాత్కాలికం. ప్రజల జీవితంలో వెలుగు రాదు. రాజకీయ నాయకులు మారినట్టే, ప్రజల సంక్షేమం మారకపోతే, అది నిజమైన గుణంతో కూడిన రాజకీయ మార్పు కాదు. సారాంశంగా, రాజకీయ రంగులు మార్చడం సహజం, కానీ విలువల మార్పు, నిబద్ధత, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం మీద దృష్టి పెట్టడం అవసరం. నిజమైన మార్పు కోసం ప్రజల చైతన్యం, హక్కుల పరిరక్షణ, బాధ్యతగల ఓటు మాత్రమే సరిపోతుంది.

# తెలంగాణలో బుల్డోజర్ పాలన

### పేదల ఇళ్లు కూలుస్తున్న విషయం రాహుల్‌కు తెలియదా

### రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

**హైదరాబాద్,మార్చి2 నేషనలిస్ట్ వాయిస్**

యూపీలో మాదిరిగానే తెలంగాణాలో కూడా సీఎం రేవంత్ రెడ్డి పాలనలో బుల్డోజర్ రాజ్యం నడుస్తుందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు . రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పేద ప్రజల ఇళ్లను నేలమట్టం చేస్తున్న విషయం రాహుల్ గాంధీకి తెలియదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అరాచకాలపై మౌనంగా ఎందుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు .గత రెండున్నర ఏళ్లలో రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్నారు.. వెళ్తున్నారు.రాష్ట్ర అభివృద్ధి మాత్రం ముందుకు పోవటం లేదని ఆరోపించారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో అధికారులు పేదల ఇండ్లను కూల్చివేయడం తో ప్రస్తుతం గాజాలా మారిందని పేర్కొన్నారు.యుద్ధం జరిగితే ఎలా ఉంటుందో ఇప్పుడు వెలుగుమట్ల పరిస్థితి అలానే ఉందని అన్నారు. రాహుల్ గాంధీ ఖమ్మం వెళ్లి రోడ్డున పడ్డ ప్రజల దీనస్థితిని తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల కోసం పార్లమెంట్‌లో రాహుల్ కొట్లాడాలని కోరారు. పేద ప్రజల ఇళ్లు కూల్చిన చోటే కట్టించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోందని అన్నారు.

# ఫిర్యాదుదారుడి పట్ల కలెక్టర్ ఉదారత

### చేతికి గాయం చూసి

### వైద్య సాయానికి ఆదేశం

**జనగామ,మార్చి2 నేషనలిస్ట్ వాయిస్**

జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తొలి సారి నిర్వహించిన ప్రజావాణిలో ఓ అరుదైన సంఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన చెరుకు సోమనర్సయ్య తన భూ సమస్య పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి రాగా అర్జీదారుడి చేతిపై దురదతో వాపు ఉండడాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ గమనించారు. చేతికి ఏమైందని బాధితుడిని కలెక్టర్ అడగ్గా మూడు రోజుల క్రితం చేతిపై జెర్రి పాకిందని సోమనర్సయ తెలుపడంతో అతడిని వెంటనే వైద్య చికిత్స కోసం ప్రభుత్వ దవాఖానకు పంపించాలని డీఎంహెచ్ వోను ఆదేశించారు.బాధితుడికి ఒక వ్యక్తిని సహాయంగా హాస్పిటల్‌కు పంపించి చికిత్సను అందించారు. డాక్టర్ల సూచన మేరకు అవసరమైన మందులు తీసుకున్న బాధితుడు ఆ తర్వాత మళ్లీ ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వైద్య సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత సదరు బాధితుడు వచ్చిన భూ సమస్య పై కలెక్టర్ కు అర్జీ సమర్పించి వెళ్లాడు. ఇంట్లోవారి ఆరోగ్య సమస్యల గురించి కుటుంబ సభ్యులే సరిగా పట్టించుకోని ఈ కాలంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించిన తీరును పలువురు ప్రశంసించారు.





# సెస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో జాప్యానికి నిరసనగా విధుల బహిష్కరణ

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 2**

సెస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్స్, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో చేస్తున్న జాప్యానికి నిరసనగా 72 గంటలు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే ఈశ్వర్ రావు, నలువాల స్వామి లు పేర్కొన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సెస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్లు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సెస్ ఎండికి ఐదుసార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని వారు పేర్కొన్నారు. ప్రతి నెల ఇచ్చే ఎఫ్ టి ఏ గత ఎనిమిది మాసాల నుంచి ఆపివేశారని 2025 సెప్టెంబర్ నెలలో ఇవ్వాల్సిన యాన్యువల్ ఇంక్రిమెంట్ ఇవ్వలేదని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబ సభ్యులను రెగ్యులరైజ్ చేయలేదని సెస్ లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు లీవ్ ఎన్కాష్మెంట్ విధానం అమలు చేయడం లేదని వారు పేర్కొన్నారు ఏ హెచ్ లుగా పిలువబడే కార్మికులందరూ ఐటిఐ ఎలక్ట్రికల్ చేసిన వారేనని టెక్నికల్ గా చూస్తే వారందరూ టెక్నీషియన్సే నని సెస్ లో మాత్రం అసిస్టెంట్ హెల్పర్లు అని పిలవడం వలన కార్మికుల ఆత్మ గౌరవాన్ని అవమానించడమేనని వారు అన్నారు అసిస్టెంట్ హెల్పర్ అనే పేరు పెట్టి అతి తక్కువ వేతనాలు ఇవ్వడం వంటి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని వారు వివరించారు. సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 11 నుంచి ఈ నెల 14 వరకు 72 గంటలు విధులు బహిష్కరిస్తున్నట్లు వారు ప్రకటించారు ఈ 72 గంటల్లో వివిధ రూపాల్లో నిరసనలు కూడా తెలియజేస్తామని ఇప్పటికైనా సెస్ చైర్మన్, సెస్ ఎం డి లు కలిసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తో సంప్రదింపులు చేసి సమస్యలు పరిష్కరించాలని వారు పేర్కొన్నారు సమావేశంలో సెస్ కమిటీ అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్ కార్యదర్శి ఎస్ శ్రీనివాసరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మల్లేశం కోశాధికారి ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# వెలుగుమట్ల లో అర్హులైన పేదలకు ఇళ్లు ఇస్తాం

### అభివృద్ధి కి మారుపేరు తుమ్మల

### ప్రతిపక్షాలు తుమ్మల పై బురద చల్లే ప్రయత్నం చేయడం తగదు

### ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా ప్రతిపక్షాల తీరు మారలేదు

### విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ వడ్డవే నరసింహారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాధా కిషోర్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి2:**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్. వెలుగుమట్లలోని భూదాన్ భూములలో ఇల్లు కోల్పోయిన అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు ,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అభివృద్ధి ప్రధాత అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అభివృద్ధి అంటేనే తుమ్మలన్నీ గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడుగా తుమ్మల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ప్రతిపక్షాలు ఆవాకుల చావాకుల పేలితే సహించేది లేదన్నారు. వెలుగుమట్లలోని భూదాన్ భూములలో అక్రమార్కులు దళారులు పేదవారి దగ్గర డబ్బులు తీసుకొని అక్రమంగా ప్లాట్లు కట్టబెట్టారని దళారులు సొమ్ము చేసుకున్నారని అన్నారు. అర్హులైన పేదలకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 1983 నుంచి రాజకీయాలలో మచ్చలేని నాయకునిగా ఎదిగారని ఈ రాజకీయ పార్టీలో ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. నాడు కేటీఆర్ , అజయ్ కుమార్ లు మంత్రులుగా ఉండి భూదాన్ భూముల్లో నిరుపేదలకు పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులు కాపాడడం ప్రభుత్వ ధ్యేయమన్నారు. కేటీఆర్ ఖమ్మం వచ్చి రోడ్ షో చేసి వెళ్లారని విమర్శించారు. రెవెన్యూ అధికారుల ద్వారా సర్వే చేయించి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ కౌన్సిలర్ బెడద సత్యనారాయణ, దొడ్డా అశోక్,తాళ్లూరి హనుమంతరావు, జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్ లు పాల్గొన్నారు.



# కరీంనగర్ ఫిలిం భవన్‌లో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం 250 గజాల ఇళ్ల స్థలాలు, పింఛన్ అమలుపై ఐక్య డిమాండ్

**కరీంనగర్, మార్చి 1 ( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

పెద్దపల్లి జిల్లా, కాల్వ శ్రీరాంపూర్ నుండి కరీంనగర్‌కు తరలివచ్చిన తెలంగాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుల హక్కులను సురక్షితం చేసేందుకు ఫిలిం భవన్‌లో భారీ సమావేశం నిర్వహించారు. ఉద్యమకారులు గతంలో కేసీఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వానికి మోసం పాల్పడినట్లు భావించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ప్రభుత్వ మార్పుకు కీలక పాత్ర పోషించారు. ఉద్యమకారుల మద్దతుకు ప్రతిఫలంగా, కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇళ్ల స్థలాలు, ఇళ్ల స్థలాలు మరియు నెలవారీ పింఛన్ ఇవ్వాలని తీర్మానించింది.సమావేశం గుండెటి ఐలయ్య ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, కరీంనగర్ ప్రాంతాల నుంచి నాయకులు సమావేశానికి చేరి, తమ హక్కుల సాధన, భవిష్యత్తు భద్రత కోసం ఐక్యంగా డిమాండ్ చేశారు.సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ, ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ 250 గజాల ఇళ్ల స్థలం కేటాయించాలి అని స్పష్టం చేశారు. అలాగే, కేసులు నమోదు కాకపోయినా నిజమైన ఉద్యమకారులను లబ్ధిదారులుగా గుర్తించి, ఇళ్ల స్థలాల కేటాయింపుకు ప్రత్యేక మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఇతర నాయకులు:డాక్టర్ జనగామ రవిగోగు రాజిరెడ్డిసాత్తురి రాజేశంనల్లకొండిల్ల రాజేశంకంచన రవిబందెల సంపత్‌బెజ్జాల ప్రభాకర్‌కొంతం యాదగిరిరెడ్డిఅలాగే తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉద్యమకారులకు 250 గజాల భూమి, ఇళ్ల స్థలాలు మరియు నెలవారీ పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశంలో పాల్గొన్న నాయకులు, ఉద్యమకారుల హక్కులను గుర్తించినందుకు, హామీలను వెంటనే అమలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. హర్షంతో ఖశ్రీశీఅస్త్రంఱఎవ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశం ముగిసిన తరువాత, ఉద్యమకారులు హామీలు ఆలస్యం చేయబడితే రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టంగా తీర్మానం చేశారు. ఈ సమావేశం ద్వారా తెలంగాణ ఉద్యమకారులు తమ హక్కులను సాధనలో ఏకమై, ప్రభుత్వం కోసం స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చారు, భవిష్యత్తులో ఇదే విధంగా రాజకీయ మరియు సామాజిక హక్కుల సాధనలో తాము ఐక్యంగా ఉంటామని హామీ ఇచ్చారు.



# కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిగా జిల్లాలో పాఠశాలల్లో మెరుగైన మధ్యాహ్న భోజనం అందించాలి: జిల్లా కలెక్టర్ సూచన

**పెద్దపల్లి జిల్లా, మార్చ్ 2 ( నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

జూలపల్లి మండలంలోని కాచాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల సిబ్బంది రాష్ట్ర స్థాయిలో మధ్యాహ్న భోజన నిర్వహణలో ఉత్తమంగా వ్యవహరించినందుకు రాష్ట్ర స్థాయి పురస్కారం పొందింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పాఠశాల సిబ్బందిని సన్మానించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిని అనుసరించి, జిల్లాలోని అన్ని పాఠశాలలు విద్యార్థులకు మెరుగ్గా మధ్యాహ్న భోజనం అందించాలి అని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశీలనలో ఉత్తమ నిర్వహణ చూపిన మూడు పాఠశాలల్లో ఒకటిగా కాచాపూర్ పాఠశాల నిలిచింది. ఇది పెద్దపల్లి జిల్లాకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పీఎం షేక్, జూలపల్లి మండల విద్యాధికారి సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి తదితరులు సభలో పాల్గొని సన్మానితులుగా గుర్తింపబడారు.జిల్లా కలెక్టర్ ఈ సానుకూల ఉద్దీపన ద్వారా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పరంపరా విధానం మరింత మెరుగ్గా కొనసాగాలని, విద్యార్థుల ఆరోగ్యకర భోజనం సాధించేందుకు ప్రతి పాఠశాల శ్రద్ధ చూపాలని పాఠశాల సిబ్బందిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ద్వారా అధికారికంగా




# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

### మాజీ స్పీకర్ కు నివాళి అర్పించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 2**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆద్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి రాందాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 2**

మాజీ స్పీకర్ కు నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీ పాదరావు జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే,అదనపు, ఎస్పీ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సి.ఐ లు రవి,నాగేశ్వరరావు, ఆర్.ఐ లు యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణికి 164 దరఖాస్తుల రాక

## అర్జీలు స్వీకరించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 2**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 164 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 61, గృహ నిర్మాణ శాఖకు 25, జిల్లా పంచాయతీ కార్యాలయం, డీఆర్డీఓకు 13 చొప్పున, సంక్షేమ శాఖకు 09, ఉపాధి కల్పన శాఖకు 08, ఎండీ సెస్ 05, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 04 చొప్పున, ఎక్సైజు శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున, పౌర సరఫరాల శాఖ, విద్యా శాఖ, వైద్య శాఖ, ఆర్ అండ్ బీకి రెండు చొప్పున, జిల్లా వ్యవసాయ శాఖ, రవాణా శాఖ, డీఎం ఆర్టీసీ సిరిసిల్ల, శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈఓ, నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి 01 చొప్పున వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పంతంగి మారుతీ నియామకం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 02**

ఖమ్మం : బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని మధు గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని బిసి జాతి బిడ్డలకు జరుగుతున్న అన్యాయాలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది . వారి చే బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులుగా పంతంగి మారుతీ కి నియామక పత్రం అందించడం జరిగింది . మారుతీ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ నుంచి బిసి సంక్షేమ సంఘం లో కొంత మంది నాయకులు చేరడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు యాదవ్ , జిల్లా గౌరవ సలహాదారులు పద్మాచారి , జిల్లా ఉపాధ్యక్షులు పార్థసారథి జిల్లా కార్యదర్శి మక్కాల వెంకన్న , యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గునిగంటి వీరన్న , యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చిన్నంశెట్టి రామకృష్ణ , బిసి ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు .





# ఘనంగా గాంధీజీ లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

## స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం

## గురువుల అనుభవాన్ని పొందిన విద్యార్థులు

## విద్యార్థుల బోధనతో సందడి చేసిన పాఠశాల

## చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 2**




విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షులు, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సోమవారం గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు ముఖ్యమంత్రి,మంత్రులు, ఎమ్మెల్యేలు గా పెద్ద కాన్వాయ్ గా చండూరు మున్సిపాలిటీ వీధుల్లో తిరుగుతూ.ప్రజలను పలకరించడంతో నిజంగా ముఖ్యమంత్రి, మంత్రులు చండూరుకు వచ్చారా అన్నట్లుగా ప్రజలందరూ ఎంతో ఆసక్తితో తిలకించారు. కలెక్టర్,డీఈవో,ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది.స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు.ఈ స్వపరిపాలన దినోత్సవం లో సీఎంగా సాయి విగ్నేష్, డిప్యూటీ సీఎం గా కె. చందు,మంత్రిగా బి సాయిరాం,హర్షవర్ధన్,ప్రతిపక్ష నాయకులుగా కె.సాయిరాం, వై ఈశ్వర్, కె ప్రదీప్, జే. శివప్రసాద్,కలెక్టర్గా ఏ శిరీష, జాయింట్ కలెక్టర్గా ఆర్ వర్షిత,ఆర్డీఓ గా కావ్య, డీఈవోగా బి. జయశ్రీ,ఎండి జోహా,కరస్పాండెంటుగా కె. దివ్య,హెచ్ఎం గా జి. యమునా,జి. భార్గవి,తమ తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్స్ భార్గవ్,పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 31 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 2**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 31 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు



నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# దీర్ఘకాల సేవల అనంతరం ఘన వీడ్కోలు

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## - పంచాయతీరాజ్ శాఖకు చెందిన జూనియర్ అసిస్టెంట్ షేక్ జానీ మియా కు ఘన సన్మానం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 02**

దీర్ఘకాలం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు.కలెక్టరేట్ లో 2026 ఫిబ్రవరిలో పదవి విరమణ పొందిన నలుగురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి లతో కలిసి హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. పశు సంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేసిన వి మల్లేశ్వరి పంచాయతీరాజ్ శాఖకు చెందిన టైపిస్టు షేక్ జానీ మియా సోషల్ వెల్ఫేర్ శాఖలో వంటమనిషిగా పనిచేసిన పి అంజమ్మ, వైద్య ఆరోగ్య శాఖలో కార్యాలయ సబార్డినేట్ గా పనిచేసిన గిరిజ ల పదవి విరమణ వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం రాజేశ్వరి జెడ్పీ సీఈఓ దీక్షా రైనా జిల్లా అధికారులు పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హోలీ పండుగను సురక్షితంగా, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 2**



డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.. జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షిత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ , స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని,వీటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నరు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, ఇతర మతాల వారిని గౌరవిస్తూ మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# తల్లిదండ్రులను పట్టించుకోని తనయులు ఆదరించి ఆశ్రమంలో చేర్పించిన అనురాగ్ జయంతి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 02**



యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.కన్న కొడుకులు నిర్లక్ష్యంతో తల్లిదండ్రుల బాగోగులు పట్టించు కోకపోవడంతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి వృద్ధ దంపతులు మొరపెట్టుకున్నారు. మానవతా హృదయంతో చలించిపోయిన కలెక్టర్ ఆ వృద్ధ దంపతులను ఆదరించి. వయోవృద్ధుల ఆశ్రమం లో చేర్పించారు. వివరాల్లోకి వెళితే ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన ధర్మ సోమిరెడ్డి రమణమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు.తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తిని పంచుకొని,వారిని నిర్లక్ష్యం చేయడంతో గత సంవత్సరం డిసెంబర్ నెలలో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. మరుసటి రోజే భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి గ్రామానికి విచారణకు వెళ్ళి, పూర్తి వివరాలు సేకరించారు.వృద్ధ దంపతుల కుమారులైన ధర్మ వెంకట నరసింహ రెడ్డి,ధర్మ గోవర్ధన్ రెడ్డి లను పలుమార్లు ఆర్డీఓ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం భువనగిరి ఆర్డీవో, సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007 ప్రకారం సబ్ డివిజన్ ట్రిబ్యునల్, వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్,రాజస్వ మండలాధికారి భువనగిరి ఉత్తర్వు 2647/2025, తేదీ 27-01-2026 నాడు జడ్జిమెంట్ ఆర్డర్ పంపించారు. అయినా ఆ కుమారులు మారలేదు, ఆర్డీఓ ఆర్డర్ ను బేఖాతరు చేసారు. దిక్కుతోచని ఆ వృద్ధ దంపతులు అప్పిలేట్ అధికారి అయిన జిల్లా కలెక్టర్ ను సోమవారం ప్రజావాణి లో కలిసి మొరపెట్టుకున్నారు. మాకు ఎవరూ లేరు.మాకు మీరే దిక్కు,మమ్మల్ని అనాధాశ్రమం లో చేర్పించండి అంటూ ప్రాధేయపడ్డాడు. దీంతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆ వృద్ధ దంపతులకు అండగా నిలిచారు.చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు లోని వయోవృద్ధుల ఆశ్రమంలో చేర్పించారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో తల్లిదండ్రుల బాగోగులు చూడకుండా నిర్లక్ష్యం చేసే కొడుకులకు ఈ సంఘటన కనువిప్పు కలుగాలని ఆశిద్దాం.

# సర్పంచ్ల పెండింగ్ బిల్లుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ని కలవడం జరిగింది

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 2**

2019 -24 లో పదవి బాధ్యతలు చేపట్టినటువంటి సర్పంచ్ల పెండింగ్ బిల్లుల సమస్యలపై జిల్లా కలెక్టర్ ని కలవడం జరిగింది 2019లో గ్రామ సర్పంచ్ గా ఎన్నికై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎలాంటి పనులు చేయమన్న అట్టి పనులను చేస్తూ 2024 వరకు మేము కొనసాగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామంలో రైతు వేదికలు, స్మశాన వాటిక , డంపు యార్డు , పల్లె ప్రకృతి వనాలు , మహిళా సంఘ భవనాలు, వివిధ కుల సంఘ భవనాలు , హైమాక్స్ లైట్లు వీరిదీపాలు , సిసి రోడ్లు, చెత్త సేకరించడానికి ట్రాక్టర్లు , వాటర్ ట్యాంకర్ లు, ప్రజలకు తాగునీటి కోసం మిషన్ భగీరథ పనులు , రోడ్లకు ఇరువైపులా చెట్లు , నాటడం జరిగింది 30 రోజుల ప్రణాళికలు భాగంగా పలు అభివృద్ధి పనులకు జిల్లాలోని 253 మంది సర్పంచులు జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసంచి గ్రామ అభివృద్ధికై ముందుకు మేము తాగాం మేము చేసిన అభివృద్ధి పనులకు మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులు మా పదవి కాలం ముగిసిన రెండు సంవత్సరాలు ముగిసినప్పటికీ ఇప్పటివరకు మాకు బిల్లులు రాలేదు గతంలో బిల్లులు రాకుండా ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం మూడు దపాలుగా గ్రామపంచాయతీలలో నిధులు విడుదల ప్రస్తుతం గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి లు మేము చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా చెక్కులు చేయకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అప్పులు తెచ్చే మా కుటుంబ సభ్యుల మీద ఉన్న బంగారాన్ని అమ్మి గ్రామాభివృద్ధి చేసిన మాకు బిల్లులు రానీయడల ఆత్మహత్య మాకు శరణ్యం కావున దయమైన తమరు మేం చేసిన పనులకు ఎంపి రికార్డు చేయించడం జరిగింది అట్టి పనులు కొందరు సర్పంచ్లు చెక్కులు చేయకుండా అడ్డుకుంటున్నారు మరికొందరికి చెక్కులు ఐనా కూడా ఇప్పటివరకు బిల్లులు రాలేదు ప్రస్తుతం గ్రామపంచాయతీలో 2023 24 సంవత్సరాలు సంబంధించిన నిధులు గ్రామపంచాయతీలో జమాయినందున మా బిల్లులను వెంటనే మాకు చెల్లించే విధంగా గ్రామ కార్యదర్శులకు




గ్రామ సర్పంచులకు తమరు ఆదేశాలు జారీచేసి మమ్ములను ఆదుకోగలరని సవినీయంగా విన్నపం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కి సర్పంచులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది

**పాల్గొన్న వారు**

అక్కెనపెల్లి కరుణాకర్ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు గున్నాల సలహాదారులు కేశవరావు లక్ష్మణ్ జిల్లా ఉపాధ్యక్షులుకోలా నర్సయ్య , అరె మహేందర్, వెంకట నరసింహారెడ్డి, మల్యాల దేవయ్య జిల్లా కార్యదర్శులు రాసురి రాజేష్, చిట్నేని శ్రీనివాస్, ఊరడి రాంరెడ్డి,చల్ల నారాయణ రెడ్డి, పొన్నం పర్శరాములు, జిన్నా అనిల్ , కాటుకం మల్లేశం రొండ్ల తిరుపతి రెడ్డి పల్లె నర్సింహా రెడ్డి మాట్లా అశోక్ జవాజీ అంజయ్య కూనబోయిన బాలరాజు రంగు రాములుకదిర శ్రీనివాస్ పరశురాం,దేవరాజులు పాల్గొన్నారు.

# త్రివేణి లో ఫన్ ఫెస్ట్ కార్యక్రమం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 02**

త్రివేణి పాఠశాల యాజమాన్యం వారు ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు స్థానిక హరిత గార్డెన్స్ నందు ఫన్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జంగాల గోపికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా ఇలాంటి ఆటపాటల్లో కూడా ముందుండి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని, అంతేకాకుండా పిల్లలందరూ కూడా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ నాగు బండి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు చదువే కాకుండా, ఆటపాటలు ఫిజికల్ యాక్టివిటీస్ కూడా చాలా ముఖ్యమని అప్పుడే పిల్లలంతా కూడా మానసికంగా భౌతికంగా చాలా ఆరోగ్యవంతులుగా ఉంటారని, పిల్లలంత కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అలాగే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లాస్ టాపర్స్ కి, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకి, అత్యుత్తమ హాజరు కలిగిన విద్యార్థులకు మేమెంటోస్, అలాగే హౌస్ ట్రోఫీలను ఇచ్చి అభినందించారు, తదనంతరం జరిగిన కార్యక్రమంలో పిల్లలు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, సి ఓ అడ్మిన్ అప్పారావు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ట్రోఫీలు గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు... పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రదర్శనలను తిలకించి హర్షం వ్యక్తం చేశారు




# రామన్నపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

## - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం మార్చి 2**

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వేముల వీరేశం పలు గ్రామాల్లో శంకుస్థాపనలు నిర్వహించారు.నీర్నేముల, నిదానపల్లి,కొమ్మాయిగూడం జనం పల్లి, రామన్నపేట పట్టణంలో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు మరియు సి.సి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాలకు శాశ్వత భవనాలు నిర్మించడం ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి పట్ల తన చిత్తశుద్ధిని మరోసారి చాటిచెప్పిన ఎమ్మెల్యే కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సర్పంచులు ఫోరం మండల అధ్యక్షులు, నీర్నముల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, కొమ్మాయిగూడం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి, జనంపల్లి సర్పంచ్ బండ సరోజ అంజిరెడ్డి, నిదానపల్లి సర్పంచ్ నారపాక మాధవి, నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, జెల్ల వెంకటేష్, బొడ్డు సురేందర్ రావు,ఎండి జమీరుద్దీన్ మరియు మండల సమాఖ్య సభ్యులు మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీకి ట్రాక్టర్ అందజేసిన సిరెన్ రిసార్ట్ కన్వెన్షన్ ప్రారంభించిన సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్

**శంషాబాద్. మార్చి 2.**
**నేషనలిస్ట్ వాయిస్ .**



పెద్ద షాపూర్ గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణ కోసం గ్రామంలోని సిరెన్ రిసార్ట్. కన్వెన్షన్ వారు మహేంద్ర ట్రాక్టర్ ను అందజేశారు. శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన సిరెన్ రిసార్ట్. కన్వెన్షన్ తమ సొంత డబ్బులతో ట్రాక్టర్ను సోమవారం గ్రామపంచాయతీ కి అందజేశారు . గ్రామ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్. ఉప సర్పంచ్ నందు ముదిరాజ్. గ్రామ కార్యదర్శి జితేందర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో సరేన్ రిసార్ట్ యాజమానులు శ్రీనివాస్. సుబ్బరాజు లను సన్మానించారు. గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించడానికి లక్షల విలువచేసే ట్రాక్టర్లు అందజేసిన వారిని సర్పంచ్, ఉప సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి. గ్రామపంచాయతీ సభ్యులు అంబికా శ్రీనివాస్. కేశంపేట నవీన్. కృష్ణవేణి. నిర్మల. చంద్రకాంత్. పరమేశ్వరి. కుమార్. ఆనంద్. సుమలత. శాంత. బాలకృష్ణ స్థానిక నాయకులు జిల్లా జగదీష్. గౌస్ పాషా. ఎలుగాని ఉదయ్ గౌడ్. శ్రీధర్ బాబు. బుద్ధం కపిల్ దేవ్. జిల్లా విశాల్. రాజశేఖర్. కుక్కల నరసింహ. కుక్కల యాదయ్య. జిల్లా మల్లేష్. నాగం లక్ష్మణ్. శివ. మోహన్ సాయి తదితరులు పాల్గొన్నారు .



# చిన్న మధ్య తరహా, మ్యాగజైన్స్ ల ప్రకటనల బిల్లులను తక్షణమే విడుదల చేయాలి

## జేఏసీ నాయకులు మొహమ్మద్ నజీమ్,రమావత్ ధర్మా నాయక్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి**

**జిల్లా బ్యూరో ఫిబ్రవరి 02**





రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న చిన్న మధ్య తరహా పత్రికలకు సంబంధించిన ప్రకటనల బిల్లుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుందని ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక శాఖ పూర్తిగా నిర్వీర్యమైందని స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ ఎడిటర్స్ జేఏసీ నాయకులు విమర్శించారు.జేఏసీ నాయకులు మొహమ్మద్ నజీమ్,రమావత్ ధర్మా నాయక్ మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు మరియు మ్యాగజైన్లకు రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ ద్వారా ఇచ్చిన ప్రకటనలకు సంబంధించిన బిల్లులు ఒక్కటంటే ఒక్కటి కూడా చెల్లింపుకాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.2024 జూన్ 2న నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలు,అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి (డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ అపాయింట్మెంట్ లెటర్స్ టు గవర్నమెంట్ టీచర్స్ 2024) సంబంధించిన రెండు బిల్లులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, అవి ఆర్థిక శాఖలోనే నిలిచిపోయాయని తెలిపారు. నిధులు మంజూరైనప్పటికీ చెల్లింపులు జరగకపోవడం వల్ల పత్రికలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.మార్చి మాసంలో మైనార్టీ,ముస్లిం,క్రిస్టియన్ వర్గాలకు ఉపవాస దీక్షలు కొనసాగుతున్నాయి. అదేవిధంగా తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ కూడా ఇదే నెలలో ఉన్నది ఇలాంటి పరిస్థితుల్లో చిన్న మొత్తాల బిల్లులు కూడా ఆర్థిక శాఖ కార్యాలయం గడప దాటకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే పెండింగ్లో ఉన్న ప్రకటనల బిల్లులను విడుదల చేసి, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న చిన్న పత్రికల కుటుంబాలను ఆదుకోవాలని,పత్రికా రంగానికి చేయూతనివ్వాలని స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ ఎడిటర్స్ జేఏసీ నాయకులు ప్రజా ప్రభుత్వం సంబంధిత మంత్రిత్వ శాఖను మరియు అధికారులను ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# పాటిబండ్ల సంజయ్ కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన కొండబాల మల్లెంపాటి

**ఖమ్మం బ్యూరో ( నేషనలిస్ట్ వాయిస్ ) మార్చి 02**

తెలుగు దేశం పార్టీ నాయకుడు ప్రముఖ న్యాయవాది పాటిబండ్ల సంజయ్ కుమార్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, పార్టీ పాలేరు నియోజక వర్గ ఇంచార్జ్ కొండబాల కరుణాకర్, కర్నాటి అశ్వినీ కుమార్, మల్లెంపాటి లహరిన్ తదితరులు.



# సిఏ ఫైనల్ పరీక్ష ఫలితాలలో కస్తాల యువకుడి సత్తా



**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 2**

నల్గొండ జిల్లా చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన కట్ట చరణ్ తేజ చార్టెడ్ అకౌంటెన్సీ ఫలితాలలో సత్తా చాటాడు. ఇటీవల విడుదలైన సిఏ ఫైనల్ పరీక్ష ఫలితాలను ఉత్తీర్ణత సాధించాడు. మిత్రులు,తల్లిదండ్రులు కట్ట.బిక్షం పద్మ కుమారుడిని అభినందిస్తూ,సంతోషం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఉన్నత పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు.

# స్థానిక 26వ వార్డు కౌన్సిలర్ సభ్యులు నెల్లుట్ల నరేష్ ఏర్పాటు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మార్చి 2**

సిరిసిల్ల లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చీటీ నరసింగ రావు,జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి , మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు..



# రోడ్ల పక్కన వెలుస్తున్న చిరు వ్యాపారులతో ట్రాఫిక్ సమస్యలు

## రోడ్లపై ఇష్టానుసారంగా పార్కింగ్ రాకపోకలకు తీవ్ర ఇబ్బంది

**శంషాబాద్. మార్చ్ 2. నేషనలిస్ట్ వాయిస్ .**



శంషాబాద్ పట్టణంలో వివిధ ప్రాంతాలలో రోడ్ల పక్కన చిరు వ్యాపారులు ఏర్పాటు చేస్తున్న తోపుడు బళ్ళు. ఆటోలతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శంషాబాద్ బస్ స్టేషన్ నుండి రాళ్లగూడ వెళ్లే దారిలో రోడ్ల పక్కన ఇరువైపులా పళ్ళ దుకాణాలు. ట్రాలీ ఆటోలలో పళ్ళు వంట సామాగ్రి విక్రయించే దుకాణాలు. పానీపూరి గప్చుప్ దుకాణాలతో సమస్య మరింత జటిలంగా మారుతున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇటు జాకీ షోరూం సమీపంలో. ఆగ్రా స్వీట్ హౌస్ సమీపంలో బస్తిలకు వెళ్లే రోడ్ల పక్కన చిరు దుకాణాలు ఏర్పాటు చేయడంతో అక్కడికి వచ్చే వినియోగదారులు రోడ్లపై ఇస్తాను సారంగా వాహనాలను నిలిపివేస్తున్నారు. దీనితో ఆ బస్తీలలోకి వెళ్లే ద్విచక్ర వాహనాలు కార్లు వెళ్లే పరిస్థితి లేదు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు ఇదే పరిస్థితి కొనసాగుతూ ఉండడంతో బస్తీ వాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు చొరవ తీసుకొని రోడ్లకు ఇరువైపులా ఉన్న పళ్ళ దుకాణాలు. పానీపూరి గప్చుప్ దుకాణాలు. పళ్ళు ఉల్లిగడ్డలు విక్రయించే ట్రాలీ ఆటోలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.



# మధ్యాహ్న భోజన రుచి చూసిన పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్. మార్చ్ 2. నేషనలిస్ట్ వాయిస్ .**


రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న సన్నబియ్యం మధ్యాహ్న భోజన పథకాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం పరిశీలించారు. శంషాబాద్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం ఆయన ఆకస్మిక తనికి నిర్వహించారు. విద్యార్థుల కోసం వండిన వంటకాన్ని ఆయన రుచి చూశారు . రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం వారికి పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని దీనిని సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని సూచించారు. వంట చేసేవారు ఉపాధ్యాయులు సమన్వయంతో వ్యవహరించి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలని ప్రకాష్ గౌడ్ సూచించారు. ఆయనతోపాటు స్థానిక ఎంపీడీవో మున్ని. కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ గుప్తా.దూడల వెంకటేష్ గౌడ్. పోతుగంటి దయానంద్. బొమ్మ దవణాకర్ గౌడ్ . పిల్లనగ్రోఇలా జ్ఞానేశ్వర్ యాదవ్. చిలుక మర్రి మహేందర్ ముదిరాజ్. తదితరులు ఉన్నారు.



# వార్డుల పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం మార్చి 2**

వార్డుల పరిశుభ్రతే మా ముఖ్య ద్యేయమని యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ మూడవ వార్డు మెంబర్ కొమ్ము శేఖర్, నాల్గవ వార్డు సభ్యులు మోటే మహేష్ తెలిపారు. సోమవారం నాడు మూడో వార్డులో నాలుగో వార్డులో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను, కంప చెట్లను జెసిబి సహాయంతో తొలగించి శుభ్రం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ వార్డుని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెత్తబుట్టలను ఉపయోగించాలని వీధుల వెంట ఖాళీ స్థలాలలో చెత్త వేయరాదని దానివల్ల పందులు అపరిశుభ్రం చేసి వ్యాధులకు కారణమవుతాయని అన్నారు.



# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జగ్గుతండ సర్పంచ్

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ , మార్చి 2.**

బయ్యారం మండలం జగ్గుతండ గ్రామపంచాయతీలోని బీసీ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ సందర్శించారు.దీనిలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని,తల్లీపిల్లల ఆరోగ్య సూచికలను అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో తల్లి పిల్లల క్షేమం కోసం మంచి పౌష్టిక ఆహారం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వార్డు సభ్యులు మక్కల దుర్గారావు,స్థానిక ఏఎన్ఎం సమ్మక్క,ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది,పిల్లలు,గర్భిణీలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణంలో నాణ్యత లోపం - ఇసుక బదులు టెస్ట్

**మాడుగుల పల్లి మార్చి 02 నేషనలిస్ట్ వాయిస్**

ఆగామోత్కూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణంలో ఇసుకకు బదులుగా డస్ట్ వాడడం సరికాదని సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి,7 వ వార్డు మెంబర్ బంటు నాగరాజు అన్నారు.సోమవారం భవన నిర్మాణం దగ్గరకి వెళ్లగా ఇసుక బదులు డస్ట్ రాజు మాట్లాడుతూ గతంలో ఇదే రకంగా పల్లె దావఖానాను డస్ట్ తో నిర్మించడం వలన క్వాలిటీ లేకపోవడం వల్ల మధ్యలోనే ఆగిపోయిందన్నారు.నూతన భవనాలు క్వాలిటీతో నిర్మించకపోవడం వలన భవిష్యత్ లో నిర్మాణంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నా డు.ఈ విషయం గురించి పంచాయతీ రాజ్ ఏఈ గారితో మాట్లాడితే నాకు సమాచారం లేదని అన్నాడు కావున సంబంధిత భవన కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా కాకుండా డస్ట్ తో కాకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు.



# ప్రజాస్వామ్య బలోపేతంలో యువతే కీలకం

## ఘనంగా ఖమ్మం జిల్లా స్థాయి 'యువ మాక్ పార్లమెంట్' ఉత్సాహం

### మహిళలు అన్నిరంగంలో రాణించాలి జిల్లా మహిళా ప్రాంగణ సంక్షేమ అధికారి వేల్పుల విజేత పిలుపు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 02**




ఖమ్మం: దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, అపారమైన మేధోసంపత్తి కలిగిన యువత చదువు, ఉద్యోగాల తో పాటు రాజకీయాల వైపు, నాయకత్వం వైపు అడుగులు వేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి యువ పార్లమెంట్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి.

**పార్లమెంటరీ విధానాలపై అవగాహన**

ఈ కార్యక్రమంలో విద్యార్థులు పార్లమెంట్ సభ్యులుగా మారి, సభా మర్యాదలను పాటిస్తూ దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలపై చర్చించారు. ప్రశ్నలు అడగడం, సమాధానాలు చెప్పడం, బిల్లులపై చర్చ వంటి అంశాల్లో తమ ప్రతిభను చాటారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ పనితీరు, చట్టాల తయారీ ప్రక్రియపై యువతకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమైనదాని కార్యక్రమ ముఖ్య అతిథి పాల్గొన్న జిల్లా మహిళా ప్రాంగణ సంక్షేమ అధికారినీ వేల్పుల విజేత అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేవలం ఓటు వారు వేయడమే కాకుండా, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సమస్యలను ప్రశ్నించే తత్వం, విశ్లేషణాత్మక ఆలోచనలు యువతను ఉత్తమ నాయకులుగా తీర్చిదిద్దుతాయనీ కొనియాడారు ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే పటిష్టమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించగలం.

**రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక**

ఈ జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5 గురినీ ప్రథమ స్థానం ఎం అఖిల, ద్వితీయ స్థానం లావణ్య, తృతీయ స్థానం ఎం డి నదియా హసీన్, 4వ స్థానం పి హనుమంత్, 5వ స్థానం ఎస్ కె హుస్సేన్ బీ విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. మరో 5 గురు ప్రతిభ సర్టిఫికేట్ అందజేశారు. మరో ముఖ్యఅతిథి 36 వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాజకీయాల్లోకి రావడం ద్వారానే నిజాయితీ గల నాయకుడు తయారు అవుతారని అన్నారు. ఖమ్మం రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారిని జాతీయ స్థాయి యువ మాక్ పార్లమెంట్ కు ఎంపిక చేస్తారనీ మహిళా







డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి తెలిపారు.ప్రతినిధులు దేశ రాజధాని ఢిల్లీలో తమ గళాన్ని వినిపించే అవకాశం లభిస్తుంది. వికాసిత్ భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భాను చందర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఏ జె రామారావు, ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ అసోసియట్ ప్రొఫెసర్ ప్రవీణ్, జ్యూరీ సభ్యులు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బి వెంకటేశ్వర రెడ్డి, ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ అధ్యాపకులు డాక్టర్ డి ధనమూర్తి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు రవి వర్ధన్, జ్యూరీ సభ్యులు తెలుగు అధ్యాపకులు వెంకటరమణ,మోటివేషనల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్యామల దేవి, రాంకుమార స్వామి, కళాశాల అధ్యాపకులు చేకూరి రమేష్ అసోసియేట్ ప్రొఫెసర్ బొంద్యాల నాయక్ రాజనీతి శాస్త్ర అధ్యాపకులురాలు డాక్టర్ ఎ చరిత్ర అద్దేపల్లి, అధ్యాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, రవిశంకర్ , విద్యార్థినులు మరియు జిల్లా యువజన అధికారులు పాల్గొన్నారు. విజేతలను అభినందిస్తూ, వారు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.

# రాహుల్ గాంధీ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 02.**

వికారాబాద్ సమీపంలోని అనంతగిరి హిల్స్ లో గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విపక్ష నేత, భావి భారత ప్రధాని అని పార్టీ శ్రేణులు పేర్కొంటున్న రాహుల్ గాంధీ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కూడా పాల్గొన్నారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు జరిగిన ఈ భేటీలో జిల్లాలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయిలో సంస్థాగత నిర్మాణం, రానున్న ఎన్నికల వ్యూహాలపై చర్చించినట్లు తెలిసింది.శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో పార్టీ పునర్నిర్మాణం, క్రమశిక్షణ, ప్రజా సమస్యలపై పోరాటం వంటి అంశాలపై మార్గదర్శకాలు ఇచ్చిన రాహుల్ గాంధీ ని కలిసిన అనంతరం జిల్లా నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపినట్లు నాయకులు పేర్కొన్నారు.




# 19వ డివిజన్ ప్రజల గుండెల్లో నిలిచిపోనున్న డాక్టర్ స్వప్న

## 19వ డివిజన్ గర్భిణీలకు ఉచిత డెలివరీ ప్రకటించిన కార్పొరేటర్ డాక్టర్ స్వప్న

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 02.**




కొత్తగూడెం కొత్తగూడెంలో ప్రముఖ డాక్టర్లుగా డాక్టర్ స్వప్న డాక్టర్ శంకర్ నాయకులు ప్రజలందరికీ సుపరిచితులే సేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి 19వ డివిజన్ నుండి మొట్టమొదటి కార్పోరేటర్ గా ఘనవిజయం సాధించి డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ తనదైన శైలిలో దూసుకు వెళ్తున్న కార్పొరేటర్ స్వప్న మరో అడుగు ముందుకు వేసి 19వ డివిజన్ గర్భిణీ స్త్రీలకు ఉచిత డెలివరీ ప్రకటించి తండా డివిజన్ వాసుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కేతావత్ స్వప్న. కొత్తగూడెం విద్యానగర్ మెయిన్ రోడ్డు లో న్యూ లైఫ్ హాస్పిటల్ నందు 19 డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ కేతవత్ స్వప్న భూక్య వెన్నెల అనే చిట్టి రామవరం తండ గ్రామస్తురాలకి ఉచితంగా డెలివరీ చేసినారు. ఈ సందర్భంగా 19వ డివిజన్లో గర్భిణీ స్త్రీలకు ఉచితంగా డెలివరీ చేయబడుతుందని ఉచితంగా చేసే సేవలను 19వ డివిజన్లో ఉన్న గర్భిణీ స్త్రీలు అందరూ ఉపయోగించుకోవాలని 19వ డివిజన్ కార్పొరేటర్ కేతావత్ స్వప్న శంకర్ నాయక్ ఈ సందర్భంగా తెలియజేసినారు.



# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం మార్చి 2**




విద్యుత్ నూతన లైన్ ఏర్పాటు చేయడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం తుమ్మలగూడెం సబ్ స్టేషన్ పరిధి లో గల తుమ్మలగూడం,నిధానపల్లి, భోగారం వ్యవసాయ విద్యుత్ సప్లై లక్ష్మాపురం సబ్ స్టేషన్ పరిధిలో గల లక్ష్మాపురం శోభనాద్రిపురం , నీర్నెంల గ్రామాలలో సింగిల్ ఫేజ్ మరియు, త్రీ ఫేజ్ వ్యవసాయ విద్యుత్ సప్లై ,రామన్నపేట టౌన్ లోనీ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి అంబేద్కర్ సర్కిల్ ప్రాతం వరకు అలాగే బస్టాండ్ లో ని ట్రాన్స్ఫార్మర్ కి కూడా సింగిల్ ఫేజ్ మరియు త్రీ ఫేజ్ 03. వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుంది కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ శాఖ ఏఈ యం. కోటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

**సుల్తానాబాద్, మార్చి-02 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ఎనభై తొమ్మిదవ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల్ల శ్రీపాదరావు అని, న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచి స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ కృష్ణ, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కూర మల్లారెడ్డి, కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిలుక సతీష్, భూషణవ్ సురేష్ గౌడ్, పన్నాల రాములు, అమిరి శెట్టి రాజలింగం అమిరి శెట్టి తిరుపతి, కల్లేపల్లి జానీ, సాయిరి మహేందర్, రఫీక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...






# ఆహ్లాదకరంగా ముగిసిన శ్రీ చైతన్య వార్షిక క్రీడా మహోత్సవం

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,మార్చి 2.**

శ్రీ చైతన్య పాఠశాలలో వార్షిక క్రీడోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారతదేశం తరపున బంగ్లాదేశ్ లో జరిగిన రెండవ ఏషియన్ గేమ్స్ లో పాల్గొన్న అంతర్జాతీయ క్రీడాకారుడు వీరభద్రేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ మదార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతరం ముఖ్యఅతిథి వీరభద్రేష్ స్పోర్ట్స్ డే జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే ఆటలు ఆడడం అలవర్చుకోవాలని తద్వారా ఉల్లాసం ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని,తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తప్పకుండా చిన్నతనం నుండే విద్యార్థులను ఆటల్లో ప్రోత్సహించాలని తెలిపారు. తమ ప్రతిభను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో చూపడం వల్ల ఉన్నత చదువులకు, ఉద్యోగానికి మార్గం సులభం అవుతుందని తెలిపారు.విద్యార్థులకు, తల్లిదండ్రులకు,పాఠశాల సిబ్బందికి తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాధుర్, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు,జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి,గౌతమి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలగం మూవీ ఫేమ్ రాజు,వైస్ ప్రిన్సిపాల్ తబస్సుమ్ అఫ్షన్,డీన్ నరేష్,సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం,ప్రైమరీ ఇంచార్జ్ ప్రవల్లిక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి షహనాజ్, పీఈటీలు యాకయ్య,రాకేష్,ప్రియాంక,సరిత, స్వాతి,ప్రత్యూష,మమత,దివ్య,నిఖత్,తరుణ్య తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టర్ అంకిత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం అభివృద్ధిపై కలెక్టరుకు వివరించిన శాసనసభ్యులు

జిల్లా సమస్యలు సమస్యలను వివరించిన ఎమ్మెల్యే

ప్రజా సమస్యల పరిష్కారంలో సహకరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 02.**

కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అంకిత్‘ను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కూనంనేనితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‘లు కలెక్టర్‌కు పూలబొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో ప్రధానంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కొత్తగూడెంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని వారు ఆకాంక్షించారు. పాలనలో, సమస్యల పరిస్కారం మరింత వేగం పెరుగుతుందని కూనంనేని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ భౌగోళిక పరిస్థితులు, పారిశ్రామిక ప్రాముఖ్యతను కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే, ప్రజా సమస్యలపై ఎల్లవేళలా స్పందించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.



# రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు, ఆనందాలు, విజయాలు నింపాలి వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్ ,,**




నంగునూరు మండల ప్రజలందరికీ హోలీ పండుగ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు, ఆనందాలు, విజయాలు నింపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ఆత్మీయతకు, ఐక్యతకు, స్నేహానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో భేదాభిప్రాయాలు, ద్వేషాలు దూరమై ప్రేమ, సౌభ్రాతృత్వం పెంపొందే పండుగ హోలీ అని అన్నారు. ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకున్నారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని గుర్తుచేస్తూ సహజ రంగులు, ఈకో-ఫ్రెండ్లీ రంగులతోనే హోలీ జరుపుకోవాలని సూచించారు. రసాయన రంగుల వాడకం వల్ల చర్మ, కళ్ల సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు. నీటి వృథాను తగ్గిస్తూ, బాధ్యతాయుతంగా పండుగను నిర్వహించాలని పిలుపునిచ్చారు. చిన్నారులు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రంగులు కళ్లలో పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సామాజిక సమగ్రతను పెంపొందించేలా, పరస్పర గౌరవంతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ హోలీ పండుగ మీ కుటుంబ సభ్యులందరి మధ్య ప్రేమానురాగాలను మరింత బలపరచాలని, ప్రతి ఇంటిలో నవ్వులు నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# డిసిసి శిక్షణ ముగింపు కార్యక్రమంలో స్టెప్పులేసిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం 2మార్చి నేషనలిస్ట్ వాయిస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిసిసి అధ్యక్షుల ట్రైనింగ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల చేతుల మీదగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనందంతో స్టెప్పులు వేస్తూ మెమోరండం అందుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డిసిసి మెమొరాండం తీసుకునే సందర్భంలో నృత్యం చేస్తూ సంతోషంగా ప్రతి ఒక్కరూ స్టేజి పైకి రావాలి అని చెప్పారు.ఇందులో భాగంగా మన నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సంతోషంతో నృత్యం చేస్తూ మెమొరాండం అందుకున్నారు.





# కోదండ రామ ఫంక్షన్ హాలులో బోర్ వెల్ సక్సస్

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,మార్చి 2.**

బయ్యారం మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామచంద్ర స్వామి వారి కల్యాణ మండపంలో బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ సహకారంతో సోమవారం బోర్ వేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుటుంబ సభ్యులకు రామాలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొల్లా వెంకటేశ్వరరావు పెద్దినేని వెంకటేశ్వరరావు,వై ఎస్ రెడ్డి, సత్తిబాబు,పగడాల శ్రీనివాస్,పాండవుల లింగయ్య,తుపాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్.
- అభినందనలు తెలిపిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజగోపాల్ గౌడ్, పలువురు ప్రముఖులు

**ఇబ్రహీంపట్నం, 02 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్టంలో వచ్చే ఎంపిటీసీ,జడ్పీటీసీ ఎలక్షన్లో బిజెపి పార్టీ తమ సత్త చాటుతుందని మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు, బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సోమవారం డా. బూర నర్సయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బొంగులూరు వద్ద కళ్లెం జంగారెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు,ఎంపీలు, పలువురు ప్రముఖులు ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు పూలమాలలు ప్రత్యేక బహుమతులు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా డా. బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.....తనపై ప్రేమ అభిమానాలతో తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.గడ్చిన రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని,ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని వచ్చే స్థానిక సంస్థలు మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో బిజెపి పార్టీ తెలంగాణలో మెజార్టీ స్థానాన్ని దక్కించుకొని కాషాయం జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని సత్యనారాయణ, ముత్యాల మహేందర్, ఆడెపు రాఘవేంద్ర స్వామి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, ఎన్నో యాదగిరి రెడ్డి, నరేందర్ గౌడ్ పలువురు బిజెపి జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సేవలో అంకుబాబు ముద్ర అభినందనీయం

సుదీర్ఘ కాలం సమర్థవంతంగా సేవలు అందించిన ఎంపీడీవో అంకుబాబు

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 02.**

కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవోగా ప్రజా సేవలో అంకుబాబు అభినందనీయుడని, ప్రభుత్వ శాఖల అధికారులు తన పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలే శాశ్వతంగా గుర్తుండిపోతాయని గుర్తించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సుదీర్ఘకాలం పనిచేసిన అంకుబాబు పదవీ విరమణ మహోత్సవం చాతకొండ రోడ్డులోని ఓం సాయి ఫంక్షన్ హాలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ముఖ్య అతిథులుగా హాజరై అంకుబాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ..ప్రభుత్వ అధికారిగా అంకుబాబు సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజల మనసు గెలుచుకున్న అధికారిగా ఆయన సేవా నిరతిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నిబద్ధతతో పనిచేసే అధికారుల వల్లనే ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరుతాయని, అంకుబాబు తన పదవీ కాలంలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేశారని ప్రశంసించారు. సుదీర్ఘ సర్వీసు పూర్తి చేసుకున్న ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.



# కామ దహనం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్, మార్చి-02 నేషనలిస్ట్ వాయిస్**

హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం రాత్రి సుల్తానాబాద్ పట్టణంలోని పాత జెండా చౌరస్తా వద్ద కామ దహనంను మున్సిపాలిటీ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ ప్రారంభించారు, ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ హోలీ వేడుకలు అందరూ సంబరంగా జరుపుకోవాలని, ఆ ముక్కోటి దేవుళ్ళ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకోవడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమం లో చైర్మన్ కృష్ణ వెంట స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ప్రతినిధి కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న , వికాస తరంగిణి అధ్యక్షులు సాదుల సుగుణాకర్ , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, గుడి మిట్టపల్లి ఆలయ అర్చకులు పోలాస అశోక్, నాయకులు కుమార్ కిషోర్ ,కొమురవెల్లి అంజన్న, ఆకుల కృష్ణ , గడ్డం శ్రీనివాస్, అనుమల బుచ్చన్న , కొల్లూరి సంపత్, నగునూరి వెంకటేష్ చికెన్ సెంటర్ వెంకటేష్ , నగునూరి శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు..





# బయ్యారాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు వినతి - నియోజకవర్గం సాధన కమిటీ

**బయ్యారం, నేషనలిస్ట్ వాయిస్ ,మార్చి 2.**

బయ్యారం మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ బయ్యారం నియోజకవర్గం సాధన కమిటీ (జేఏసీ )ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.వివిధ రూపాల్లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు జేఏసీ విజ్ఞప్తి చేస్తూ వస్తుంది.అందులో భాగంగానే సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు వినతి పత్రం అందించినట్లు జెఏసి చైర్మన్ బానోతు చందర్ నాయక్ తెలిపారు. గార్ల, బయ్యారం, గంగారం,కొత్తగూడ మండలాలను కలుపుతూ నియోజకవర్గం ఏర్పాటు చేయాలని 2026-28 మధ్యలో జరిగే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో బయ్యారాన్ని ప్రత్యేకంగా గుర్తించి నియోజక వర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఆంధ్ర,తెలంగాణ విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా బయ్యారంలో స్టీల్ పరిశ్రమ ఏర్పాటు ప్రక్రియను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రక్కకు పెట్టాయని, కనీసం ఇప్పుడైనా బయ్యారంను గుర్తించి నియోజకవర్గంగా చేయాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బయ్యారం నియోజకవర్గం సాధన కమిటీ చైర్మన్ బానోతు చందర్ నాయక్, కన్వీనర్ వర్స ప్రకాష్ దొర,జేఏసి నాయకులు కొమిరె సాకీ, తమ్మిశెట్టి రాందాస్,భూక్య రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జన్నారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**జన్నారం 2మార్చి ( నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లాలోని జన్నారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో సభ్యులందరికీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో గౌరవ అధ్యక్షులుగా చిలువేరు నర్సయ్య, అధ్యక్షులుగా గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జాడి వెంకట్, ఉపాధ్యక్షులుగా ఎంబడి మల్లేశం, అమరగొండ సతీష్, మేడ మురళీధర్, కోశాధికారిగా శీల చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శిగా గోనే సత్యం సంయుక్త కార్యదర్శులుగా నిమిష కవి రాజేందర్, కొండపల్లి ప్రశాంత్, మధిరె సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగాముఖ్య సలహాదారులుగా పూదరి సత్యనారాయణ, మందపల్లి కాంతయ్య, కందుల రమేష్, గడ్డం భాను కిరణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్ గాంధీని కలిసిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

- వికారాబాద్ అనంతగిరిలో డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరం ఘనంగా ముగింపు

**జన్నారం 2మార్చి( నేషనలిస్ట్ వాయిస్ )**

వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు నిర్వహించిన పది రోజుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తన కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలసి గ్రూప్ ఫోటో దిగారు. జిల్లాలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఇరువురు కొద్దిసేపు చర్చించారు. శిబిరంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి బలోపేతం, ప్రజా సమస్యలపై సమర్థవంతమైన పోరాట విధానాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. పది రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని సుగుణక్క పేర్కొన్నారు. జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు శిబిరంలో నేర్చుకున్న మార్గదర్శకాలను అమలు చేస్తామని ఆమె తెలిపారు.




# జితేష్ వి పాటిల్ సేవలు మరువలేనివి ఎమ్మెల్యే జారె

నూతన కలెక్టర్ అంకిత్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారె

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 02.**



అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల బదిలీ అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన పదవీకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలులో ప్రత్యేక స్థానం సంపాదించారని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసి మంచి అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవుల్లో సేవలందించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, నూతనంగా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్ కి జిల్లాప్రజల తరపున స్వాగతం పలికారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో ప్రజాప్రతినిధులు మరియు అధికారులు కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు.




# గల్ఫ్ ప్రాంతంలో ఇరాన్ దుశ్చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- టీ జి డబ్ల్యూ డబ్ల్యూ సి నేతలు కల్లెడ భూమయ్య, రాజుగౌడ్ ఎరుకల

**జన్నారం 2 మార్చి ( నేషనలిస్ట్ వాయిస్ )**

దుబాయ్ ప్రాంతంలో ఇరాన్ చేపడుతున్న దుశ్చర్యల వలన తలెత్తే ఏవైనా సమస్యల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి (౧+ఔఔజ) వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య, యూఏఈ దుబాయ్ శాఖ అధ్యక్షులు రాజుగౌడ్ ఎరుకల కోరారు. ఈ సందర్భంగా వారు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గల్ఫ్ దేశాల పరిధిలో ఇరాన్ చర్యల కారణంగా ప్రాంతీయ స్థిరత్వం దెబ్బతినేలా ఉందని, దీని ప్రభావం స్థానిక ప్రజలపైన కార్మికులపైనా, ముఖ్యంగా ఆయ ప్రాంతంలో నివసిస్తున్న భారతీయులపై పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, ఎటువంటి అనుకోని సంఘటనలు లేదా సమస్యలు ఎదురైన వెంటనే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలనీ, ప్రజలు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదనీ అన్నారు. ప్రభుత్వం అన్ని విధాలా గల్ఫ్ కార్మికులకుఅండగా ఉంటుంది అని వారు పేర్కొన్నారు అత్యవసర సహాయం కోసం, సమాచారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 80046342 మరియు +971 543090571 ను సంప్రదించి, తమకు ఎదురవుతున్న సమస్యలను, అనుమానాలను నివేదించవచ్చని వారు పేర్కొన్నారు. తమ ప్రాణాలకు, ఆస్తులకు ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వారు తెలియజేశారు



## సైబర్ నేరగాళ్లపై అలర్ట్:

ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని కొందరు కేటుగాళ్లు, హ్యాకర్లు ప్రజలను మోసం చేసే అవకాశం ఉందని నేతలు హెచ్చరించారు. తెలియని నంబర్ నుండి కాల్ రావచ్చని, కాల్ చేసిన వ్యక్తి అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ (మీ×) నుండి వచ్చినట్లు చెప్పుకుంటూ, జాతీయ హెచ్చరిక అందిందని ధృవీకరించమని అడుగుతారని వారు వివరించారు. ధృవీకరణ కోసం వారు ఎమిరేట్స్ ×ణ నంబర్‌ను అభ్యర్థిస్తారు. ఇది ఒక స్కామ్ అని, దయచేసి వారికి ఎటువంటి వ్యక్తిగత సమాచారం లేదా డేటాను అందించవద్దని వారు కోరారు. అధికారులు ఎప్పుడూ ఇలాంటి వివరాలను ఫోన్ లో అడగరు. ఇటువంటి వాటిని నమ్మకుండా తిప్పి కొట్టాలని సూచించారు.

## తప్పుడు సమాచారంపై హెచ్చరిక:


దుబాయ్ మరియు గల్ఫ్ ప్రాంతానికి సంబంధించి ఎటువంటి తప్పుడు సమాచారం లేదా పుకార్లు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలని వారు కోరారు. ఇటువంటి చర్యలు ఇక్కడి చట్టాల ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణించబడతాయి. సోషల్ మీడియాలో ఏదైనా షేర్ చేసే ముందు దాని నిజనిర్ధారణ చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎటువంటి సమస్య వచ్చినా లేదా తగిన సహాయం, ఇతర సమాచారం కోసం తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి (౧+ఔఔజ) ని సంప్రదించాలని వారు తెలియజేశారు కార్మికులు ఏమి ఉన్న ఒకరికి ఒకరు సహకరించుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు అత్యవర పరిస్థితి లో తప్పితే రద్దీగా ఉండే ఎక్కువ ప్రాంతాలకు దూరంగా ఉండాలి అనివారు సూచించారు.

# హిందూ ముస్లింల మధ్యన ప్రేమ భావాన్ని పెంచే ఇఫ్తార్ విందులు

పెద్ద తూప్రాలో ఇఫ్తార్ విందు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

మాజీ ఎంపిటిసి దిద్యాల శారద యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు.







**శంషాబాద్. మార్చ్ 2. నేషనలిస్ట్ వాయిస్ .**

ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల మధ్యన స్నేహ భావాన్ని ప్రేమానురాగాలను పెంచుతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా గ్రామ మాజీ ఎంపీటీసీ దిద్యాల శారద యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . నాలుగుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ప్రకాష్ గౌడ్ గ్రామంలో ఇఫ్తార్ విందులో విందు ఆరగించడం ఇది మొదటిసారి అని స్థానికులు తెలిపారు. పెద్ద తూప్రా గ్రామంలో సోమవారం శారద యాదగిరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్ ప్రాంతం హిందూ ముస్లింలు కలిసిమెలిసి సామరస్యంగా జీవిస్తున్న ప్రాంతమని ఇఫ్తార్ విందులు ఇవ్వడం మన సంస్కృతిలో భాగమని అన్నారు. ఇఫ్తార్ విందులు ఇరు వర్గాల మధ్య ప్రేమను పెంచడంతోపాటు సమాజంలో శాంతిభద్రతలకు మేలు చేస్తాయని ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రజలందరూ సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని సూచించారు. పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన శారద యాదగిరి. టి రమేష్. యాదయ్య తదితరులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడిగంటి చంద్రారెడ్డి. నీరటి రాజు ముదిరాజ్. చిలకమర్రి మహేందర్. మాజీ సర్పంచ్ టి రమేష్. యాదయ్య. రాములు. జంగయ్య. గౌస్ పాషా. మోసిన్.హాజీ పాషా. డి. అశోక్. బి అంజయ్య. అశోక్. ప్రవీణ్. బొగ్గుల సురేష్. కే శ్రీను . విద్యాచరన్. ఎస్ రాములు. మౌలి నజీర్. ఎండి ఖాదర్. సద్దాం. బాబర్. అద్దు. రఫీక్. మహమ్మద్ సిరాజ్. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు మెంబర్ భూక్య బుజ్జి బిచ్య నాయక్



**నెక్కొండ 02 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన తొమ్మిదోవ వార్డు సభ్యులు భూక్య బుజ్జి బిచ్య నాయక్ టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ప్రస్తుత శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, వెంకటాపురం గ్రామ సర్పంచ్ కవిత అఖిల్, మాజీ సర్పంచ్ లు వంగాల బాబు, హటియ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ దాడుల్లో 550 మంది మృతి

**టెహ్రాన్,మార్చి2 నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమాసియాలో మూడోరోజూ కూడా ఉద్రిక్తతలు కొనసాగుతున్నారు. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. క్షిపణి స్థావరాలను టార్గెట్ చేసుకుంటూ, యుద్ధనౌకలను ధ్వంసం చేస్తోంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు చేస్తోంది. కాగా, గత శనివారంనాడు యుద్ధం

మొదటిపేజీ తరువాయి

మొదలైనప్పటి నుంచి ఇంతవరకూ తమదేశంలో ఇరాన్ సుప్రీం లీడర్, ఇతర సీనియర్ అధికారులతో సహా 550 మందికి పైగా మరణించినట్టు ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేన్ మృతికి ప్రతీకారం తీర్చుకుంటామని ఆదేశ మిలటరీ కమాండర్లు ప్రకటించారు. యూఏఈ సహా గల్ఫ్ దేశాలపై దాడులు తీవ్రతరం చేయడంతో ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. తాజా పరిస్థితి యావత్ మధ్యప్రాచ్యాన్ని యుద్ధం వైపు నడిపే అవకాశాలున్నాయనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దుబాయ్ ఎయిర్ పోర్ట్, బుర్జ్ ఖలిఫా, బహ్మేన్, కువైట్‌లోని అమెరికా స్థావరాలను ఇరాన్ టా÷-గ్గ÷ట్ చేస్తోంది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656